


- రజాకార్ల దుశ్చర్యాలను ఎదురొడ్డిన ఉమ్మడి నల్లగొండ జిల్లా
- స్ఫూర్తి ప్రధాత కుర్రారం రామ్‌రెడ్డి
- వెట్టి చాకిరిని వ్యతిరేకించిన చాకలి ఐలమ్మ
- గుర్రాంపల్లిలో అమరులైన వీర్లతో శిలాఫలకులు
- 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో నిజాం సంస్థానం విలీనం
- రజాకార్ల పీడ విరగడమైందని సంబరాలు
- నెత్తుటి గాధకు 79 ఏళ్లు


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 17, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు


# నెత్తురు చిందించిన.. గడ్డ

## పోరాటాల అడ్డా



**ప్రభాతవార్త - భువనగిరి :** నిజాం నవాబులు, రజాకారులు, దేశ్‌ముఖీలు, భూస్వాముల ఆగడాలు, వెట్టి చాకిరీపై తెలంగాణ రైతాంగం, ప్రజలు ఉవ్వెత్తున సాయుధ పోరాటం సాగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ పోరాట యోధులపై నాటి నిజాం సైన్యం, రజాకార్లు, దాష్టికం సాగించారు. ఎందరినో కాల్చి పంచారు. అయినా మొక్కవోని ధైర్యంతో పోరాటం చేశారు. వారి తెగువ, త్యాగాలను ఇప్పటికీ చారిత్రక అంశాలు భూతంగా నిలుస్తున్నాయి. 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబు కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లబాయ్‌పటేల్ ఎదుట లొంగిపోయి 79 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నేడు తెలంగాణ విమోచన దినం సందర్భంగా అమరవీరుల జ్ఞాపకాలను స్మరించుకుంటూ..

నిజాం రజాకార్లు ఊళ్ల మీద పడి దోచుకుంటున్న సమయమది. వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. భూమి కోసం.. భుక్తి కోసం పేదల విముక్తి కోసం జరుగుతున్న పోరాటంలో ఊళ్లన్నీ ఏకమయ్యాయి. బాంచన్ దొర.. నీ కాల్మొక్తా.. అని కట్టుకున్న చేతులు ఒక్క సారిగా తుపాకులు అందుకున్నాయి. మరికొందరు కారం పొడి, చేతి కర్రలు, బరిసెలనే ఆయుధాలుగా చేసుకుని నిరంకుశ నిజాం గటుండాలతో ఎదురొడ్డిన పోరాటంలో ఎందరో నేలకొరిగారు. చివరికి నైజాం సర్కారును మట్టి కరిపించి స్వేచ్ఛా వాయుకును పీల్చుకున్నారు. నాటి ఉద్యమం ఎంతో స్ఫూర్తి నింపింది. తెలంగాణ విమోచనోద్యమానికి బీజాలు పడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే. చాకలి ఐలమ్మ,

2లో..







16వ పేజీలో..

### తిరుమలగిరి సాగర్ మండలంలో కొత్తగా

## 4వేల మందికి భూపట్టాలు

- సర్వేలో 3వేల మంది అనర్హులు గుర్తింపు
- మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి
- రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రభాతావార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 16:

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా



2లో..

### బాలికపై అత్యాచార ఘటనలో నిందితునికి

## 23 ఏళ్ల జైలు శిక్ష



### ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ రూరల్ సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:

నల్లగొండ మండలం ఓ గ్రామానికి చెందిన మర్రి ఊషయ్య మైనర్‌పై ఇంట్లో ఎవరు లేని సమయంలో అత్యాచారనికి పాల్పడి, ఎవరికైనా చెప్పితే



16వ పేజీలో..

### 4వ సారి తెరుచుకున్న

## సాగర్ ప్రాజెక్టు 14 క్రస్ట్ గేట్లు

- ఈ సీజన్లో 4వ సారి తెరుచుకున్న గేట్లు..
- 14 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల జలాశయానికి 1,62,318 క్యూసెక్కుల ఇన్ ఫ్లో..
- 588.40 అడుగుల వద్ద జలాశయం నీటిమట్టం

నాగార్జునసాగర్: ప్రభాతవార్త సెప్టెంబర్ 16

ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం పెరగటంతో మంగళ వారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు 14 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాలలో తిరిగి విస్తారంగా వర్షాలు కురుస్తుండటం ఎగువ జలాశయాలన్ని ఇప్పటికే

# నెత్తురు చిందిన గడ్డ

## (మొదటి పేజీ తరువాయి..)

దొడ్డి కొమురయ్య, జాటోత్ రానునాయక్, జాటోత్ దర్యా నాయక్‌ల స్ఫూర్తితో ఎందో పోరాటాయోధులు తయారై నిరంకుశ నిజాంకు, అతడి తొత్తులైన రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమించారు. సాయుధ పోరాటంలో మొట్టమొదటి సారిగా నిజాం తూటాలకు అమరుడైన వ్యక్తిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో నిలిచారు. విసునూరు ప్రాంతంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధీరత్వం పలువురికి మార్గదర్శకం చేసింది. నల్లగొండ జిల్లాలో తెలంగాణా సాయుధ పోరాటానికి కేంద్ర బిందువు మల్లారెడ్డిగూడెం, ఖాసీం రజ్వీ నిరంకుశ విధానాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర మల్లారెడ్డిగూడెం పోరుబిడ్డలది. చిన్న పిల్లలు సైతం వరిసెలతో రాళ్ల రువ్వి నైజాం నిరంకుశత్వాన్ని పారదోలేందుకు నడుం బిగించారు. 1946 డిసెంబర్ 1న నిజాం మిలటరీ అకస్మాతుతగా గ్రామంపై దాడి చేయగా రజాకార్లకు ఎదురొడ్డి పోరాడిన అప్పిరెడ్డి, ముంగి వీరయ్య, నందిరెడ్డి నర్సి రెడ్డి, అలుగుల వీరమ్మలు కాల్పులకు గురయ్యారు. వీరి మరణానంతరం నిజాం ప్రభుత్వం 400 మందిని అరెస్టు చేసి చిత్ర హింసలకు గురి చేసింది. ఈ సంఘటన జిల్లా పోరాట చరిత్రలోనే ప్రధాన భూమిక వహించింది. ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, రేణికుంట రామిరెడ్డి, కోలనుపాక ప్రాంతంలో ఉద్యమాన్ని ఊపిరి పోశారు. కరీంనగర్ నుంచి వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డిలు ఉద్యమానికి దోహదపడ్డారు. కొండవీటి రాధాకృష్ణ, కొండవీటి సత్తిరెడ్డి, గుర్రం యాదగిరిరెడ్డి, బొమన్మగాని ధర్మభిక్షం, నర్రా రాఘవరెడ్డి, నీర్మాల కృష్ణమూర్తి, దూదిపాల సత్తిరెడ్డి, సంజీవరెడ్డి, గడ్డమీది రామస్వామి తదితరులు నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడినవారు.

### సాయుధ సమరంలో సమిదలు.. గుండ్రాంపల్లి యోధులు..

ప్రపంచ విప్లవోద్యమాల్లో తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉంది. ఆనాటి నిజాం నిరంకుశ పాలనపై పడిలేచిన కెరంటలా.. ఎరుపెక్కిన ఎన్నో ఊళ్లు.. ఉప్పెనలా ఎగిసిపడ్డాయి. రజాకార్ల వికృతచేష్టలు, దొరలు, దేశముఖు, పెత్తందార్ల ఆకృత్యాలలకు తల్లడిల్లి దోపిడి దౌర్జన్యాలపై చేసిన పోరాటానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామం. నిజాం సైన్యానికి, సాయుధ పోలీసుబలగాలకు న రపతినిధిగా ఉండే ఖాసీం రజ్వీ ఆధ్వర్యంలో 1946లో మజ్లీస్ ఇత్తేహాదుల్ము స్లీమీన్ అనే సంస్థ నాటి సర్కార్ అండతో వాలంటీర్లను నియమించింది. నిజాం పరిధిలో ఉన్న గ్రామాల్లో రజాకార్లు ఆయుధాలను సమకూర్చుకుని గడీలను ఏర్పాటు చేసుకున్నారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున పన్నులు వసూలు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడేవారు. పన్నులు చెల్లించని వారిపై దాడులు చేస్తూ ఇబ్బందులు పెడుతుండేవారు. ఈ తరుణంలోనే సూర్యాపేట తాలూకాలోని వర్ధమానకోటకు చెందిన సయ్యద్ మక్బూల్ అలియాస్ సైదిమోల్ అనే వ్యక్తి తన సోదరి నివాసముంటున్న గుండ్రాంపల్లి గ్రామానికి కులుంబ సభ్యులతో బతుకుదెరువు కోసం వచ్చాడు. ఈ క్రమంలోనే పక్కనే ఉన్న ఏపూరు గ్రామంలోని ఓ భూస్వామి వద్ద పనిలో చేరిన సైదిమోల్. కొద్ది కాలానికే రజాకార్లతో కలిసి దళసభ్యులను ఏర్పర్చుకున్నాడు. ఈ ప్రాంతంలోని ప్రజల అవమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని గుండ్రాంపల్లిలో అనేక అరాచకాలు, మతమార్పిడీలు, భూ ఆక్రమణలకు పాల్పడుతూ బూరుజును నివాసంగా ఏర్పాటు చేసుకున్నాడు. దోపిడి, ధౌర్జన్యాలతో మక్బుల్ అరాచకాలకు అడ్డూ.. అదుపు లేకుండా పోయింది. ఏపూర్, రెడ్డిబావి, సైదాబాద్, గుండ్లబావి, పంతంగి, ఆరెగూడెం, పలివెల, వెలిమినేడు, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, ఎలికట్టె గ్రామాలకు చెందిన నాటి యువకులు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దళాలుగా ఏర్పడ్డారు. గుండ్రాంపల్లి కేంద్రంగా ప్రణాళికలు రూపొందిస్తుండే. ఈ ఆత్మరక్షణ దళాలు రాజాకార్ల మూకలపై దాడులకు పాల్పడ్డారు. దీనిని సహించిన మక్బూల్ తిరుగుబాటుదారులను



అణిచివేసేందుకు నరరూప రాక్షసుడిగా మారాడు. మక్బూల్, అతని అనుచరులు వందల మంది యువకులను బందించారు. వీరందరిని ఎడ్ల బండ్లకు కట్టేసి గుండ్రాంపల్లి నడిబొడ్డున ఉన్న బావిలో పడేసి సజీవదాహనం చేశారు.

ఈ ఘటనతో ఊళ్లకు ఊళ్లు ఒక్క సారిగా భగ్గుమన్నాయి. దీంతో కమ్యూనిస్టు దళ నాయకులు పలివెల గ్రామానికి చెందిన కొండవీటి గుర్నాధ్‌రెడ్డి, వెలిమినేడుకు చెందిన తోట అంజయ్య, సీతంరాజు, కృష్ణంరాజు, బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన కోదండరాంరెడ్డి, మరొకొందరూ సయ్యద్ మక్బూల్‌పై దాడులు చేయగా, తప్పించుకుని హైద్రాబాద్ పారిపోయారు. సయ్యద్ మక్బూల్ కుటుంబాన్ని తనకు సహకరించిన వారిని దళసభ్యులు మట్టుబెట్టారు. రజాకార్ల చేతిలో అసువులు బాసిన అమరుల పేరిట సిపిఐ ఆధ్వర్యంలో 1993 జూన్ 4న స్మారక స్థూపాన్ని నిర్మించుకున్నారు. రహదారి విస్తరణలో స్థూపం కూల్చివేతకు గురికావడంతో పక్కనే మరో స్థూపాన్ని ఆవిష్కరించారు. ఏటా సెప్టెంబర్ 17న ఆనాడు జరిగిన సాయుధ పోరాట యోధులను స్మరిస్తూ, నివాల్లు అర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

### విప్లవం రగిలించిన అగ్ని కణం కోడండ రాంరెడ్డి

బ్రిటీష్ సామ్రాజ్యవాదం, నిజాం నిరంకుశ పాలన, స్వదేశీ రాచకికం, ధౌర్జన్య పూరిత భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా జరిగిన మహా ఉద్యమంలో కార్యకర్తగా, నాయకుడిగా, విప్లవ సేనానిగా ఎదిగి, శత్రు గుండెలను చీల్చుతూ సాగించిన పోరాటంలో రాలిన ఆణిముత్యం వీర తెలంగాణ నాయకులు కొమ్మిడి కోదండరాంరెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన కొమ్మిడి కోదండరాంరెడ్డి పాఠశాల స్థాయిలోనే ఆయనలో జాతీయ భావాలు బలపడ్డాయి. ఆర్య సమాజ భావాలతో ప్రభావితమై 1914 నాటికే కోదండరాంరెడ్డి ఆంధ్ర మమాసభలో చేరాడు. రావి నారాయణరెడ్డి సహచర్యంతో కమ్యూనిస్టు పార్టీతో సంబంధం ఏర్పర్చుకున్నాడు. రజాకార్లను ఎదుదించేందుకు 80 మందితో జైత్రయాత్ర దళమును ఏర్పాటు చేసి భువనగిరితో పాటు రామన్నపేట, చౌటుప్పల్, జనగాం, ఆలేరు, పోచంపల్లి, మోత్కూరు తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ నిజాం నిరంకుభ పాలనకు వ్యతిరేకంగా పోరాడేందుకు యువతను చైతన్యపరిచన గెరిల్లా పోరాటాలకు శ్రీకారం చుట్టారు. గుండ్రాంపల్లి రజాకార క్యాంపుకు నేతృత్వం వహించిన సయ్యద్ మక్బుల్ అరాచకాలు ఎక్కువ అవడంతో కోదండరాంరెడ్డి నేతృత్వంలో 150 మంది దళ సభ్యులతో పాటు వెయ్యి మంది ప్రజలతో కలిసి అర్ధరాత్రి వేళల్లో గుండ్రాంపల్లి రజాకార్ల క్యాంపులపై దాడి చేసి మట్టుపెట్టి అక్కడి న రపజలకు విముక్తి కల్పించారు. 1949 జూన్ 6న బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి శివారులో ఎల్లంబావి సమీపంలో దళసభ్యులతో కలిసి విస్తారాకులు కుదుతున్న రాంరెడ్డిని దళం నుంచి బమిష్కరణకు గురయ్యాడు. గంటయ్య అనే వ్యక్తి ఇచ్చిన సమాచారంతో కోదండరాంరెడ్డిని రజాకార్ల దళాలు కల్చి చంపారు. కోదండరాంరెడ్డి మృతదేహాన్ని కుటుంబ సబ్యులకు అప్పగించకుండా భువనగిరికి తీసుకుపోయి నల్లగొండ రోడ్డు పక్కన పూడ్చి పెట్టారు. కొమ్మిడి కోదండరాంరెడ్డి స్మృతి కోసం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 17న బ్రాహ్మణపల్లి గ్రామంలో గల ఆయన విగ్రహం వద్ద నివాల్లు అర్పించేందుకు కార్యక్రమాలను నిర్వహిస్తారు.

### స్ఫూర్తి ప్రధాత.. కుర్రారం రాంరెడ్డి



కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు ఆంధ్రా ప్రాంతంలో గెరిల్లా శిక్షణ ఇచ్చారు. గెరిల్లా పోరాటాలతో ఉద్యమాన్ని మరింత ముందుకు నడిపించారు. గ్రామ గ్రామాన రక్షణ దళాల నిర్మాణం జరిగింది. కమ్యూయనిస్టులు ఏ పిలుపునిచ్చినా అది పూర్తిగా విజయవంతమయ్యింది. కురారం రాంరెడ్డి నాయకత్వంలో వాసాలమర్రి శత్రు క్యాంపుపై దాడి చేసి నైజాం అల్లరి మూకల నుంచి అమెరికా రూపిల్స్‌ను స్వాదీనం చేసుకున్నారు. వంగపల్లి రైల్వే స్టేషన్‌లో రైఫిల్స్‌తో కూడిన ఒక రిజర్వు ఉండేది. రిజర్వు దళంలో ముగ్గురిలో ఒకరు 303 రైఫిల్స్‌తో తక్కిన ఇద్దరు 12 బోర్ గన్స్ ఉండేవారు. ఆ ఆయుదాల సేకరణకు కామ్రేడ్స్ కుర్రారం రాంరెడ్డి, బొందుగుల నారాయణరెడ్డి, గంటం వెంకరెడ్డిల నాయకత్వంలో 12 మందితో కూడిన గెరిల్లా దలం వంగపల్లి వెళ్లింది. అయ్యగారి వేషాలతో ఉన్న దళనేతలు గదిలోకి ప్రవేశించి 303 రైఫిల్స్‌ను, 12 బోర్స్, రెండు తుపాకులను తీసుకుని స్వాదీనపర్చుకుని బయటపడినారు. రాజాపేట మండలంలోని రేణుకుంట గ్రామం పాడి పంటలకు పుట్టినిల్లు వంటిది. రజాకార్లను తుదిమట్టిస్తామని ప్రజలకు అండగా ఉంటానని రేణికుంట రాంరెడ్డి శపథం చేశారు. రేణికుంటలో 55 మందితో లోకల్ గెరిల్లా దళాన్ని నిర్మించుకున్నాడు. నైజాం రిజర్వు మూకలను ఎదురించాడు. నైజాం అల్లరి మూకలు రేణికుంట గ్రామాన్ని చుట్టుముట్టారు. రేణికుంట రాంరెడ్డి బంగ్లాపైకి ఎక్కి శత్రువు దాడులను ఎదురించాడు. ఆ తర్వాత రాంరెడ్డి బంగ్లా సమీపంలో గల చింత చెట్టుపైకి ఎక్కి ఎదుర్కొంటుండగా రిజర్వు పోలీసులు గురిపెట్టి కాల్చారు.

### ఉద్యమంలో మెరిసిన అగ్ని కణమే వీరనారి..

చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ రాకతో భూమి కోసం.. భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపు దాల్చింది. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశా నిర్దేశ కల్పించి సాయుధ పోరాటానికి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిన వీరవనిత ఐలమ్మ. వ్యవసాయక విప్లవం రగిలించిన అగ్ని కణం చాకలి ఐలమ్మ స్త్రీ జాతికి ఆదర్శనీయం. ఆమె జీవితం మహిళా లోకానికి మార్గదర్శకం. ఆమె పోరాట స్ఫూర్తి, దేశముఖున్ని ఎదిరించిన వైనం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం. చాకలి ఐలమ్మకు నల్లగొండ జిల్లాలో ప్రస్తుతం యాదాద్రి జిల్లాలో ఉండేది. నేటి యాదాద్రి భువనగిరి జిల్లాతో తెలంగాణ సాయుధ పోరాటంలో విడదీయరాని అనుబంధం ఉంది.

### పాటే ప్రాణంగా ఉద్యమం..

భూమి,భుక్తి విముక్తి కోసం మట్టి మనుషుల పోరాటాన్ని ఎదుర్కొవడానికి ఆనాడు పాటే ఊపిరి పోసిందని పలువురు చెబుతున్నారు. అణచివేత ఎక్కడ ఉంటుందో అక్కడే పాట పుడుతుంది అన్న మాటలకు ఆనాటి సాయుధ పోరాట యోధులు నిదర్శనమయ్యారు. ప్రజలు పాటలను తమ బలంగా ఎంచుకుని ఉద్యమించారు. గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన సుద్దాల హనుమంత్ రాసిన బండెనక బండి కట్టి.. పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లో పోతావు కొడకో.. నైజాం సర్కారోడా అనే పాట సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసి నైజాం రాజులపై తిరుగుబాటు చేయడానికి ప్రజల్లో చైతన్యం రిగిలించిందని అప్పటి ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు చెబుతున్నారు. ఒక చేత్తో పెన్నూ.. మరో చేత్తో గన్నూ పట్టుకుని పోరాటంలో పాల్గొన్న వీరసేనానే హనుమంతు. ఆయన క్యాన్సర్ వ్యాధితో 1982, అక్టోబర్ 10న మరణించాడు. హనుమంతు పాటల్లో యతి ప్రాసలు బలంగా పడేవి. హనుమంతు రాసిన 22 పాటల పుస్తకం సాహితీ సంస్థ ప్రచురించింది. ఈయన రాసిన పాటలే ఉవ్వెత్తున కొనసాగిన సాయుధ పోరాటానికి ఎంతో స్ఫూర్తినిచ్చింది. ప్రధానంగా గుండాల మండలం మరిపడిగ, పల్లెపాడు, పెద్దపడిశాల, సుద్దాల, ఆత్మకూర్ మండలం రహీంఖాన్‌పేట, కాపురాయపల్లి, కూరేళ్ల తదితర గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాటం వ్యక్తిని ఎగిసి పడింది. పల్లెపాడు గ్రామంలో గడ్డం అమీన్‌సాబ్ ఆగడాలను ఎదుర్కొనేందుకు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులు చాకలి ఐలమ్మ తన దళ సభ్యులకు ఆ గ్రామంలోని బురుజువుపై ఎదురొడ్డి తుపాకీ తూటాలతో ఎదిరించారు. ఎనమిది దశాబ్దాలుగా ఈ గ్రామంలో కమ్యూనిస్టులు ప్రతి దసరా రోజున ఎర్రజెండా ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుంది.

### నాటి సాయుధ రైతాంగ పోరాటంలో వలిగొండ మండలానికి ఓ ప్రత్యేక చరిత్ర..

తెలంగాణ పల్లెల్లో ప్రతి ఊరికి ప్రతి మనిషికి ఒక విప్లవ చరిత్ర ఉంది. నిరంకుశ ఫ్యూడల్ పరిపాలన నుంచి విముక్తి చెందడానికి, వెట్టి చాకిరిని మట్టు పెట్టడానికి 1946 నుంచి 1951 వరకు సాగిన మహోన్నత వీరోచిత పోరాటమే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం..

నాటి నల్లగొండ జిల్లా నేటి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో భాగమైన వలిగొండ మండలంలోని సుంకిశాల, పులిగిల్ల, మొగిలిపాక, పైల్వాన్‌పురం, రెడ్లరేపాక, కంచనపల్లి గ్రామాలకు కూడా దీనిలో భాగమై అగ్రభాగాన నిలిచాయి. సుంకిశాల గ్రామంలో కామ్రేడ్ పైళ్ల రామచంద్రారెడ్డి, పైళ్ల పద్మారెడ్డి, దేశపాక ముత్తయ్య, పోలెపల్లి పెంటయ్య, గుర్రం కృష్ణారెడ్డి, బొక్క బాల్‌రెడ్డి, తోడిగెల సాయిరెడ్డి, వెంకట్‌రెడ్డిలు, పులిగిల్ల గ్రామంలో కొమ్మిడి సత్తిరెడ్డి, మొగిళిపాక గ్రామంలో గాంధీ వెంకట నర్సింహారెడ్డి, పైల్వాన్‌పురం గ్రామంలో పాల్వంచ రాములు, రెడ్లిరేపాక గ్రామంలో రేపాక చిత్రంజన్‌రెడ్డి లాంటి వారు ఈ పోరాటానికి నాయకత్వం వహించారు. అత్యంత వెనుకబడిన పేదలు, దళితులు, వివిధ వృత్తుల వారు ఈ పోరాటానికి అండగా నిలిచారు. వెట్టి చాకిరి రూపు మాపి భూమిలేని అనేక మంది పేదలకు భూ పంపిణీ చేసింది. ఒక్క సుంకిశాల గ్రామంలోనే 1200 ఎకరాలు పేదలకు దక్కింది.

ఈ పోరాటంలో పులిగిల్ల గ్రామంలో సుమారు 32 మంది అమరులు నేలకొరిగారు. సుంకిశాల గ్రామానికి దళ సభ్యునిగా ఉన్న పైళ్ల రామచంద్రారెడ్డిని జ్వరంతో ఉండగా పట్టుకుని అరెస్టు చేసి రాచకొండ గుట్టల్లోకి తీసుకెళ్లి బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపారు. మరో నాయకుడు పైళ్ల పద్మారెడ్డిలను నందనం మిలిటరీ క్యాంపుకు తీసుకెళ్లి ఎన్‌కౌంటర్ చేశారు. ఈ పోరాటం ద్వారా అనేక గ్రామాల్లో ప్రజలకు విద్యను అందించి వారిని చైతన్యం చేసింది. ఇలాంటి చరిత్ర కలిగిన ఈ మహోన్నత పోరాటంలో వలిగొండ మండల పల్లెలు అగ్ర భాగాన నిలిచాయి.

### ఆరుట్ల దంపతులు ప్రత్యేకం..

తెలంగాణ సాయుధ పోరాట యోధులుగా ఘన కీర్తిని సాధించిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవీల దంపతులు. ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన వారు. వీరు అర్ధ శతాబ్దం పై చిలుకు పోరాట చరిత్ర వీరిది. ఇద్దరు కూడా రాష్ట్ర శ్యాసన సభకు ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించగా, కమలాదేవి ఆంధ్రా శ్యాసన సభలలో తొలి ప్రతిపక్ష నాయకురాలిగా ప్రాతినిధ్యం వహించడం, కమలాదేవి భర్త రామచంద్రారెడ్డి తొడుగా ఉద్యమంలోకి అడుగిడి విజయవాడలో ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పొదంఆరు. సాయుధ గెరిల్లా దళంలో చేరిన ఆరుట్ల దంపతులు. జాగీర్దారులు, భూ స్వాములు, ప్రభుత్వ భూములు, వ్యవసాయ యోగ్యమైన భూములు, ఆటవీ భూములను గెరిల్లా దళాల నుంచి హస్తగతం చేసుకుని పేద రైతులు, ప్రజలకు పంచి పెట్టారు. హైద్రాబాద్‌లో 1932లో మహిళా హాస్టల్ ఏర్పాటులో కమలాదేవిది క్రియాశీలక పాత్ర. 1942లో కొలనుపాక బాలికల కోసం పాఠవాలను, 1947లో గ్రామస్తుల కోసం గ్రంధాలయాన్ని ఏర్పాటు చేశారు. జైలు జీవితం సైతం గడిపారు.

# 10 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో నిందితునికి 23 ఏళ్ల జైలు, జరిమాన

చంపుతానని బెదిరించగా బాధిత బాలిక జరిగిన విషయంపై తన తల్లికి చెప్పింది. ఈ ఘటనపై తేది 29,03,2023 నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేశారు. మంగళవారం ఎడిజె॥ కమ్ ఎస్సీ / ఎస్టీ కోర్టు !! అత్యాచారం , పోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి ఫోక్సో చట్టం ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25,000 జరిమానా.. 2) సెక్షన్ 448 ఐపిసి ప్రకారం1 సంవత్సరం జైలు 5000 రూపాయల జరిమానా 3) సెక్షన్ 506 ఐపిసి ప్రకారం1 సంవత్సరం జైలు 5000 రూపాయల జరిమానా 4) సెక్షన్.342 ఐపిసి ప్రకారం1 సంవత్సరం జైలు 5000 రూపాయల జరిమానా మొత్తం కలిపి 23 సంవత్సరాల జైలు 40 వేల రూపాయల జరిమాన విధించారు బాధితురాలికి రూ.10 లక్షల రూపాయల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలువడించిందని తెలిపారు. ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డీఎస్పీ నరసింహా రెడ్డి, ఎస్సై భాస్కర్ రెడ్డి, అలాగే ప్రాసెక్యూషన్ కు సహకరించిన డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి, నల్లగొండ రూరల్ సిఐ రాఘవ రావు, ఎస్సై సైదా బాబు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సీడీవో సిడిఓ దుర్గ రాజు, లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన, లైజన్ అధికారులు శి.నరేందర్, వి.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు జోహార్లు

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 16**

నకిరేకల్ మండలం నోముల గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న అమరవీరులకు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు.సిపిఎం పార్టీ నకిరేకల్ మండలం కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటవ వారోత్సవాలు భారత కమ్యూనిస్టు మార్క్సిస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాట వార్షికోత్సవ జరుపుకుంటుందని అన్నారు. 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం వెట్టిచాకిరి వ్యతిరేకంగా ప్రారంభమైన పోరాటం రజకారులకు భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఆంధ్ర మహాసభ స్థాపించి భూమికోసం.భుక్తి కోసం.విముక్తి కోసం పోరాటంగా సాగించారు.స్వతంత్ర పోరాటం తర్వాత చెప్పుకోదగ్గ పోరాటంగా తెలంగాణ సాయుధ పోరాటం సాగిందని ఈ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య దగ్గర నుంచి సుమారు తెలంగాణ ప్రాంతాల్లో 4500 మంది మరణించారని అన్నారు 10 లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు నాయకత్వంలో పేద ప్రజలకు పంచిన చరిత్ర ఉందన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో నోముల గ్రామానికి చెందిన రాచకొండ యల్లస్వామి,మూసుకు వెంకట్ రెడ్డి,కాసన్ గోడు గ్రామానికి చెందిన పసునూరి వెంకటరెడ్డి, తన చిన్న వయసులోనే రజకారు



తూటాలకు బలయ్యారని అన్నారు .వారి స్ఫూర్తితో ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల ఉద్యమం ప్రతి గ్రామంలో విస్తరించిందని అన్నారు రజకారులకు గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాములకు భారత యూనియన్ సైనికులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పెద్ద ఎత్తున పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన చరిత్ర తెలంగాణ కమ్యూనిస్టులు ఉందన్నారు ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ ఎంపీటీసీ ఎరుకలి అంజయ్య, శాఖకార్యదర్శి గ్యారసైదులు, పార్టీ సీనియర్ నాయకులు లాగిశెట్టిశ్రీనివాసులు, ద్నిడిగా లక్ష్మయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధిక ధరలకు యూరియా అమ్మితే డీలర్ లైసెన్స్ రద్దు చేస్తాం

**చిట్యాల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



యూరియా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్ యొక్క లైసెన్స్ రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని మన గ్రోమోర్ సెంటర్ ఆగ్రో రైతు సేవ కేంద్రాల్లో మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తో కలిసి అకస్మిక తనిఖీ చేపట్టారు. షాపులో నిల్వ ఉన్న ఎరువులు స్టాక్, ఈపాస్ మెషిన్ లో స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. యూరియా ఎరువుల అమ్మకాలను ఈపాస్ మెషిన్లలో నమోదు చేయాలని లేనట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోజువారి యూరియా, ఎరువుల లభ్యతను బోర్డులపై అందరికీ కనపడేలా ప్రదర్శించాలని ఆదేశించారు. షాపులో వద్ద ఉన్న రైతులతో ఆయన మాట్లాడుతూ పత్తిలో తామర పురుగులు, నల్లి, దోమ, పేనుబంక వంటి తాకిడి ఉన్నదని వాటి నివారణకు పురుగుల మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని సూచించారు. పత్తి పంట ఎదుగుదల కోసం 13,0,45 అనే మందును లీటర్ నీటికి ఐదు గ్రాములు చొప్పున కలిపి వారం రోజుల విధిలో రెండుసార్లు పిచికారి చేయాలని తెలిపారు. ఘన రూపంలో ఉన్న యూరియా బదులు ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా ఎకరాకు అర లీటర్ చొప్పున స్ప్రే చేసుకోవాల్సిందని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# అణచివేత ఎక్కువైతే తిరుగుబాటు కూడా తీవ్రంగానే ఉంటుంది

**బిఆర్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్....!!**

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 16** గత ఎనిమిది నెలలుగా మెడికల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, వేతనాలు చెల్లించని మూలంగా వారి జీవితాలు వీధిన పడే పరిస్థితిలో కమిషనర్ కి వినతిపత్రం సమర్పించాలనుకుంటుండగా సమస్యలు పరిష్కరించలేని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పిరికిపంద ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బి ఆర్ టియు నాయకత్వాన్ని ఉద్యోగ కార్మికులను ఈరోజు ఉదయం నుంచి అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇదే సందర్భంగా ఈరోజు ఉదయం 6 గంటలకు తన వ్యవసాయ బావి వద్ద ఉండగా బి ఆర్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు



సిలివేరు ప్రభాకర్ ని అక్రమంగా నిర్బంధించి అరెస్టు కు పూనుకోవడాన్ని యావత్తు ఉద్యోగ కార్మిక లోకం తీవ్రంగా ఖండిస్తుంది. ఉద్యోగుల సమస్యలు పరిష్క రించడం చేతగాని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో, అక్రమ నిర్బంధాలతో అరచేతితో సూర్యకాంతిని ఆపాలను కోవడ మన్నంత మూర్ఖత్వమే అవుతుంది. త్యాగాలకు మారుపేరైన ఉద్యోగ కార్మికులకు ఇవన్నీ కొత్త కాదని తక్షణమే ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిచో బిఆర్ టియు ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

# కేతేపల్లి మండల పోటీలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల

**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 16** కేతపల్లి మండలం లోని డిపాల్ పాఠశాలలో మండల విద్యాధికారి ఆకవరం రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల పోటీలను నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవ రెడ్డి, మాట్లాడుతూ వివిధ క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థిలలో మానసికంగా దృఢంగా ఉంటారని, అందరూ అన్ని పోటీలలో పాల్గొని మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలని తద్వారా జిల్లా స్థాయికి, రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అందరికీ శుభాకంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీడీలు హరిత, నాగయ్య, పిఈటిలు బంటు రవి, మాధవి, సైదులు, మహేష్ ఉపాద్యాయులు కుషలవరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటరత్నం, సురేష్ రెడ్డి, నాగయ్య మరియు ఎం ఆర్ సి సిబ్బంది హరికుమార్, సైదులు, సీఆర్పీలు మల్లయ్య, మహేందర్ లు, మెసెంజర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బెల్టులు, ఐడి కార్డులు అందజేత

**కట్టంగూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త,** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరడ, ఎంపీపీ ఎస్ పరడ ఎస్టి కాలనీ పాఠశాల విద్యార్థుల కొరకు ఎంపీపీఎస్ పరడ ఎస్టి కాలనీలో పనిచేసి ఇటీవల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలిగా పదోన్నతి పై ఎంపీపీఎస్ పద్మనగర్ వెళ్లిన ఉపాధ్యాయురాలు కళావతి విద్యార్థుల కొరకు వాళ్ళ తల్లి జ్ఞాపకార్థం 50 బెల్ట్స్, 50 గుర్తింపు కార్డ్స్ అందజేశారు. ఈసందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడు తూ విద్యార్థులు ప్రాథమిక స్థాయినుంచే ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని, దానికి ఉపాధ్యాయుల సహాయ సహకారాలు తీసుకొని జీవితంలో గొప్పగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలి జగన్ మోహన్, ఉపాధ్యాయులు అనుముల వాణి, నజీరుద్దీన్, లక్ష్మమ్మ, వెంకటరెడ్డి, సరస్వతి, ప్రతాప్, పెండెం శ్రీనివాసులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 16**



నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ ని జిల్లా ఎస్పీ సరిస్చంద్ర పవ మంగళవారం తనిఖీ చేశారు ప్రతి సంవత్సరం పోలీస్ స్టేషన్ తనిఖీ చేయు కార్యక్రమంలో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్ లోనే రికార్డులను ఆయుధాలను తదితర వాటిని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో పాత నేరస్తుల గురించి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రానున్న స్థానిక సంస్థలు సమీపిస్తుండడంతో జాగ్రత్తగా వివరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజశేఖర్ రాజు సిఐ శ్రీను నాయక్ ఎస్ఐ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆనందోత్సాహాలతో ఉట్లోత్సవం

**ఘనంగా జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 16** నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామివారి జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళ వారం ఆలయ ప్రాంగణంలో భక్తులు ఆనందోత్సాహాలతో ఉట్లోత్సవం జరుపుకున్నారు. వేడుకలలో



భాగంగా ముందు రోజు స్వామివారి దివ్య అభిషేకం,మహోత్సవములను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పంచామృతాలు సుగంధద్రవ్యాలు పుష్పా కనకాభిషేకములు నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళ వారం ఉదయం స్వామి వారి డోలారోహణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. స్వామివారిని ఉయ్యాలలూపుతూ భక్తులు ఆనంద పరవశంతో భజనలు, భక్తి గీతాలు పాడి ఆలపించి తమ భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అందరికీ స్వామివారి వేదాశీస్సులు అందించారు. దశావతారాలలో పరిపూర్ణ మానవ రూపంగా పరమాత్ముడు భూమిపై మామూలు మనుషులుగా జన్మించిన అవతారాలలో శ్రీకృష్ణ అవతారం ముఖ్యమైనదని,ఈ అవతారంలోనే భగవద్గీత పుణ్య గ్రంథాన్ని మనకు అందించారని అర్చకులు తెలిపారు. శ్రీకృష్ణ అవతారం లో స్వామి వారు మన పాపాలను హరింపజేసి ఎన్నో ఉపాయాలను ఉపశమనాలను తెలిపారని వివరించారు.సాయంత్రం యాదవుల ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, కమిటీ సభ్యులు, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, దోసపాటి విష్ణుమూర్తి,రఘు, వేణు, ఇడుకుల్ల బిక్షమయ్య,దాచేపల్లి రవి, అమరవాది రాములు, జాల సైదులు,సామ కొండల్ రెడ్డి,పాశం శ్రీనివాసరెడ్డి, బండారు రమేష్, పసునూరి రమేష్, దూదిమెట్ల స్రవంతి, కనకమ్మ, మంజుల,కవిత భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**కట్టంగూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త,** భవిష్యత్తు తరాలను నిర్మించే ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్ర మైనదని మండలంలోని పామనగుండ్ల గెజిటెడ్ హెడ్మాస్టర్ మైనం శ్రీలత అన్నారు. ఇటీవల పాఠ



శాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు చింతల సుధీర్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులిగా, ఆంగ్ల ఉపాధ్యాయులు సింగనబోయిన పండరి మండలం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఆమె ప్రసంగించారు.ఈసందర్భంగా శ్రీలత మాట్లాడుతూ అవార్డులు బాధ్యత పెంచుతాయన్నారు. మరింత ఉత్సాహంతో విద్యార్థుల ను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు విశ్వనాథుల రాఘవాచారి, బెల్లి ఆంజనేయులు,తాడిశెట్టి శ్రీనివాసులు, అలీం ఆలం, గోరంట్ల విజయరాణి, బజ్జూరు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం అందించాలి

**భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి**

**కోదాడ,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:**



కమ్యూనిస్టులు సమాజంలో అంతర్భాగమని,వారి పోరాటఫలితంగానే అనేక సంస్కరణలు,పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని అందు వల్ల వారు ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం అందించాలని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కాశినాధం ఫంక్షన్ హాల్ లో జరిగిన మాజీ పార్లమెంటు సభ్యుడు దివంగత సిపిఐ అగ్రనాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి సంతాప సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక ఎత్తిపోతల పథకాలను నిర్వహించాలని దశాబ్దాల తరబడి కమ్యూనిస్టులు చేస్తున్న పోరాట ఫలితంగానే జిల్లావ్యాప్తంగా అనేక లిఫ్టు పథకాలు రైతాంగానికి అందుబాటులోకి వచ్చాయని,ప్రస్తుతం తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులపై భారం పడకుండా ప్రభుత్వమే లిఫ్టులు నిర్వహిస్తుందని ఆయన గుర్తు చేశారు.కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గాలు తనకు రెండు కళ్లలాంటివని,వాటి అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర లోనే ఈ రెండు నియోజకవర్గాలని అభివృద్ధి పదంలో ముందు ఉంచుతానన్నారు. సిపిఐ పార్టీ జాతీయకమిటీ సభ్యుడు, మునుగోడు మాజీ శాసనసభ్యులు, సూర్యాపేట జిల్లా సిపిఐ ఇన్చార్జి పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి జీవితం అత్యంత ఆదర్శనీయమని,ఆయన ఆదర్శ కమ్యూనిస్టు అని తన యావత్ జీవితం కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధి కోసం అంకితం చేశాడన్నారు.పేద మధ్యతరగతి ప్రజల కోసం రైతాంగం వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం తపించేవారని ఆయన మననం చేసుకున్నారు.సమావేశానికి జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికట్టు సత్యం, గన్నా చంద్రశేఖర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,బొమ్మగాని ప్రభాకర్,మేకల శ్రీనివాసరావు,బద్దం కృష్ణారెడ్డి,బత్తినేని హనుమంతరావు,డి ధనుంజయ నాయుడు,వుస్తెల సృజన, మండవ వెంకటేశ్వర్లు, సాయబెల్లి, యల్లావుల రాములు, వుస్తెల నారాయణరెడ్డి, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి,బద్దం భద్ర రెడ్డి,అల్తాఫ్ హుస్సేన్,ఎస్.కె లతీఫ్, కొప్పోజు సూర్యనారాయణ, రెమిడాల రాజు, కొండ కోటయ్య, చిలక రాజు శ్రీను, ఉప్పతల కోటమ్మ, పిల్లుట్ల కనకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యసంతాపురం ఓటర్ల మాయాజాలం

- **30** మందికి పైగా రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు
- ఓ అంగన్వాడి టీచర్ కు సైతం రెండు ప్రాంతాల్లో ఓటు
- బిఎల్ఓ పనితనంపై అనుమానాలు
- ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్

**అనంతగిరి,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**

ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలి.ఒకటి కన్నా ఎక్కువ చోట్ల ఓటు కలిగి ఉండటం నిబంధనలకు విరుద్ధం.ఎవరైనా రెండు ఓటరు కార్డులు ఉంటే అందులో ఒకదానిని వినియోగించుకొని ఇంకొక దానిని ఖచ్చితంగా రద్దు చేసుకోవాలి కానీ అలా కాకుండా రెండు చోట్ల ఓట్లు వినియోగించుకుంటున్నా అధికారులు అటు వైపు చూడటం లేదు.మండల పరిధిలోని యసంతాపురం గ్రామంలో 163 బూత్లో సుమారు ఓట్లు 712 పై ఉన్నాయి. ఇక్కడ 30 మందికి పైగా గ్రామానికి చెందిన పలువురు ఎన్నో ఏళ్లగా కోదాడ పట్టణంతోపాటు ఆంధ్రప్రదేశ్,నల్లబండగూడెం ఇతర ప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడే ఉంటున్నారు.వీరు అక్కడ,ఇక్కడ ఓటు హక్కు కలిగి ఉండి సందర్భాన్ని బట్టి రెండు చోట్ల ఓటును వినియోగించుకుంటున్నారు.ముఖ్యంగా సర్పంచి,జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకుని మళ్లీ పురపాలిక ఎన్నికల సందర్భంగా పట్టణాల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన ఓ అంగన్వాడీ టీచర్ స్థానికంగా ఓటు హక్కు కలిగి ఉండి కోదాడ పట్టణంలోను ఓటు హక్కు కలిగి ఉంది. బాధ్యత కలిగిన అంగన్వాడీ టీచరే ఎన్నికల అధికారులను బురిడి కొట్టించడం స్థానికులను ఆశ్చర్యాన్ని గుర్తు చేస్తుంది. ఇలాంటి వారిపై ఎన్నికల సంఘం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.స్థానిక ఎన్నికల్లో వీరి ప్రభావం ఎక్కువగా ఉంటుందనీ వీరంతా ఎక్కువ శాతం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో గ్రామంలో నిజాయితీ పరులు ఓటమి పాలవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.కొన్ని ఏళ్లుగా రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న వ్యక్తులు తొలగించకుండా స్థానిక బిఎల్ఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఓ సామాజిక వర్గానికి కొమ్ముకాస్తుందని ఆరోపణలు వస్తున్నాయి.స్థానిక ఎన్నికల్లో "ఒక్కఓటు" ఎంతో ప్రభావం చూపనుంది ఎన్నికల సంఘం అధికారులు దీని పైన దృష్టి సారించి వేరే ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న వాళ్ళ ఓటుని తొలగించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎన్నో ఏండ్లుగా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారి ఓట్లను తొలగించకుండా స్థానికంగా ఓటు హక్కు కలిగించడం పట్ల మండల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని గ్రామస్తులు అన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



చదువు తో ఒత్తిడికి గురికాకుండా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు, మానసిక ఉల్లాసం కలిగించేందుకు ఇంటర్ బోర్డు జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు క్రీడా పరికరాలను మంజూరు చేసిందని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి భాను నాయక్ పేర్కొన్నారు. మంగళవారం నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నూతనంగా కొనుగోలు చేసిన క్రీడా పరికరాలను కళాశాల ప్రిన్సిపల్ కు అందజేశారు.ప్రతిరోజు సాయంత్రం ఒక గంట విద్యార్థులకు క్రీడల కోసం కేటాయించాలన్నారు.విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అధ్యాపకులు చొరవ తీసుకోవాలని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రీడల్లో రాణించినప్పుడే గుర్తింపు లభిస్తుంది అన్నారు.ఇంటర్ స్థాయిలో విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.తద్వారా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చు అన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇంటర్ ఉత్తీర్ణత శాతం 70 గా నిర్ణయించినందున ప్రతి అధ్యాపకుడు నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డి .విజయ నాయక్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

**అనంతగిరి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



గురుపూజోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎంఆర్సి బిల్డింగ్ లో మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.మంగళవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో అత్యంత నిష్ఠగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఎంపికచేసి,వారికి అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమాన్ని బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హరిసింగ్,ఎన్ యు తల్లాడ శ్రీనివాసరావు,దివ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పుల్లారెడ్డి,గోండ్రియాల సొసైటీ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి హాజరై మాట్లాడారు ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని,వారు సమాజంలో కీలక పాత్ర పోషిస్తారని కొనియాడారు.సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బోధనా పద్ధతుల్లో కూడా ఆధునిక మార్పులు చేసుకుంటూ, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడిగా నిలవాలని సూచించారు.విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడంతో పాటు వారిని సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన ఉద్ఘాటించారు.ఉత్తమఉపాధ్యాయ అవార్డులు అందుకున్న మిరియాల వెంకటయ్య , నందిపాటి సుధాకర్,పత్తిపాటి అశోక్‌రెడ్డి,కంపాటి ఉపేందర్,వెంకట్ రాజు, నూతలపాటి శంకర్,షేక్ రాజియా బేగం,పొదిల శోభ,తిపిరిశెట్టి సుజాత, పాయిలి ఉమా,పప్పుల కృష్ణయ్య,చిలికేశ్వరపు కళ్యాణి,పిల్లి వేంకటేశ్వర్లు లకు వారు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ



## అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



మండలంలోని రత్నవరం ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా ఇస్తున్న కె. కృష్ణవేణి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై అవార్డు స్వీకరించింది.ఈ సందర్భంగా పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు జి. శారద మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులభ పద్ధతిలో బోధన చేశారని అన్నారు.చక్కటి బోధనతోపాటు చిత్తశుద్ధితో విధులను నిర్వహించడం తో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం జరిగిందన్నారు. అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. సన్మాన గ్రహీత కృష్ణవేణి మాట్లాడుతూ తాను చేసిన కృషికి ఫలితంగానే అవార్డు లభించిందన్నారు.విద్యాబోధనలో మరిన్ని బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడతానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వెంకటాచారి,రజిని,నారాయణరావు ,నరేందర్, కరుణాకర్ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య ఉపాధ్యాయులు కరుణ ,సిఆర్పి నందిగామ రామారావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమైన మహిళ, శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం విజయవంతం చేయాలి

**మునగాల,సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళలకు వైద్య ఆరోగ్యసేవలు అందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆరోగ్య సేవలు సులభంగా అందజేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని స్థానిక తహసిల్దార్ సరిత అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళ,శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అయ్యేటట్లుగా చూడటం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం మునగాల, రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు రవీందర్, వినయ్ కుమార్ మాట్లాడుతూ ఈఎన్టి నేత్ర పరీక్షలు రక్తపోటు రక్తంలో చక్కెర,దంత పరీక్షలు నోటి రొమ్ము గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు రక్తహీనత పరీక్షలు, టీబి పరీక్ష సికిల్ సెల్ ఎనీమియా వ్యాధులకు ప్రత్యేక నిపుణులతో సంప్రదింపులు జరిపి చికిత్స చేయబడతాయని,ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయటం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్రాజు, అంగన్వాడీ సూపర్వైజర్లు సరిత, శ్రీలత హెల్త్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి సాగర్ మండలంలో కొత్తగా 4వేల మందికి భూపట్టాలు

**సర్వేలో 3వేల మంది అనర్హులు గుర్తింపు**

**మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి**

**రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి పొంగులేటి**





*ప్రభాతావార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 16:*

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 4050 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

---

# నాగార్జునసాగర్ లో ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

*నాగార్జునసాగర్.. ప్రభాతవార్త సెప్టెంబర్ 16:*



నాగార్జునసాగర్ పట్టణంలో మంగళవారము ఫోటోగ్రాఫర్స్ ఎక్స్పో ఈనెల, 19, 20, 21, తేదిన హైదరాబాదులో, నిర్వహించే కార్యక్రమం పోస్టర్లను జిల్లా ఫోటోగ్రాఫర్ల అధ్యక్షులు పసుపులేటి కృష్ణ, భరోసా ఇంచార్జ్ జానయ్య, తో కలిసి పట్టణ అధ్యక్షులు దాకి నరసింహా పోస్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు దాకి నరసింహా ఆధ్వర్యంలో, పైలాన్ కాలనీ ఫోటోగ్రాఫర్స్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు, ఈ సందర్భంగా అధ్యక్షులు దాకి నరసింహా మాట్లాడుతూ ఫోటో ఎక్స్పో కార్యక్రమం ఫోటోగ్రాఫర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని నూతన టెక్నాలజీని ఉపయోగించుకుని ఫోటోగ్రాఫర్లు ముందుకెళ్లాలని తెలిపారు, ఎక్స్పోలో ఫోటోగ్రాఫర్ కి సంబంధించిన అధునాతన సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంటాయని ఈ మూడు రోజుల ఎక్స్పో కార్యక్రమాన్ని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు ఎక్స్పో ఒక మంచి వరం లాంటిది దీనిని ఫోటోగ్రాఫర్లు, అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో, ప్రధాన కార్యదర్శి రాజు, స్వతంత్ర బాబు, అనిల్, వెంకటేష్, కోడా అప్పారావు, శంకర్, ధనరాజ్, తాతారావు, ఇమ్మానియేల్, నాగేందర్ బాబు, తదితరులు, ఉన్నారు.

---

# అంగన్వాడి టీచర్లు ప్రతిబిడ్డ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలి: సిడిపిఓ

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:*



అంగన్వాడి టీచర్లు ప్రతి బిడ్డకు పోషణ చదువు, బాల్య రంభదశ విద్య, అభివృద్ధి, శిశువు ఎదగడానికి అన్ని రకాల అవకాశాలు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని సిడిపిఒ ఉదయశ్రీ అన్నారు. మంగళవారం అనుముల ప్రాజెక్టు పరిధిలో హాలియా, నిడమనూరు మండలం అంగన్వాడీ టీచర్స్ కి అనుముల మండల ఎంపిడిఒ కార్యాలయంలో పోషన్ బి పడాయి బి ,పై 15,16 ,17, 3 రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పిల్లల యొక్క పోషణ స్థాయిని అంచనా వేసి. అందులో సామ్, మామ్ పిల్లలను గుర్తించి, వారు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒక సారి వారి బరువు తీసి పర్యవేక్షణ చేయాలని, బిడ్డ శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, ఎదగడానికి , పోషణ పై మరియు ఈసీసీఇ, అలాగే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను కూడా గుర్తించి వారిపై తగిన ఫోకస్ ఎలా చేయాలో టీచర్స్ కు శిక్షణ నిర్వహించి ప్రాక్టికల్స్ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్, రీ. రమాదేవి, సైదాబేగం, సరిత, ఫరీదాబేగం, బీసీ, పవన్ , సైదులు, మరియు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులకు గురుకుల మెటీరియల్స్ పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16 :*

అనుముల మండలంలోని రామడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగో తరగతి గురుకుల మరియు ఐదవ తరగతి నవోదయ ఎంట్రన్స్ కు సంబంధించిన పుస్తకములను ప్రాజెక్టు డైరెక్టర్ పల్ రెడ్డి నరసింహారెడ్డి మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట మధుసూదన్, ఉపాధ్యాయులు మద్దెల ప్రసాద్, ఎస్ .సంతోష్ కుమార్, శ్రీను, ట్యూటర్ జీవిత తదితరులు పాల్గొన్నారు.



---




# కళాశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 16*



మన నాగార్జున సాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా తెలుగు అధ్యాపకులుగా చేరిన శ్రీ దాసరి శ్రీరాములు రచించిన "పద్మశ్రీ పలుకులు" మినీ కవితలతో కూడిన కవితాత్మక పుస్తకములను కళాశాల ప్రధానాచార్యులు దాసరి రాజశేఖర్ చేతుల మీదుగా కళాశాల గ్రంథపాలకుడు ఉప్పుల మణిదీప్ ద్వార కళాశాల గ్రంథాలయానికి ఈ రోజున ఉచితముగా అందించినారు. ఈ సందర్భంగ కళాశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ గ్రంథాలయాలలోని పుస్తకాలను చదివి ఎంతో మంది పేదలు ఉన్నతమైన గౌరవప్రదమైన స్తాయికి ఎదిగినారు కావున విద్యార్థులు చక్కగ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోని తమ, తమ జ్ఞాన ఫరిదిని పెంచుకోవాలని కోరినారు అలాగే గ్రంథపాలకుడు గ్రంథాలయాలు విజ్ఞాన నేత్రాలని తెలుపుతూ పుస్తకాలను అందించిన దాసరి శ్రీరాములు కి అభినందనలు తెలిపారు అలాగే కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందనలతో కూడిన ధన్యవాదాలు తెలియచేశారు.

# సామాజిక సేవలు" సం డ్రాల" సేవలు అభినందనీయం




*త్రిపురారం. ప్రభాతవార్త:*

ఉపాధ్యాయుడిగా, ఉపాధ్యాయ సంఘ నాయకుడిగా గత నాలుగు దశాబ్దాలుగా వివిధ హోదాల్లో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలో మోలిక వసతుల పై అధ్యయనం చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సంద్రాల వెంకయ్య సామాజిక సేవా దృక్పథంతో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ అన్నారు. మండలంలోని పాల్తి తండా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ప్రధానోపాధ్యాయులుగా ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఆయన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచినీటి కోసం పడుతున్నఇబ్బందులను తెలుసుకొని సామాజిక సేవా స్ఫూర్తితో కాంప్లెక్స్ పరిధిలోని 30 పాఠశాలల కు మంచినీటి కూల్ వాటర్ క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ధాత సంద్రా ల వెంకయ్య మాట్లాడుతూ తాను పేద కుటుంబంలో జన్మించి జీవితంలో ఎన్నో ఆటుపోట్లు వదులుకొని చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానని, అదే స్ఫూర్తితో సామాజిక సేవా దృక్పథంతో ప్రభుత్వ పాఠశాలల పటిష్టత కొరకు అవసరమైన మోళి క వసతుల కల్పనలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యానభ్య సిం చే విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగంచేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, మెం డే వెంకట్, శ్రీనయ్య, లక్ష్మీ ్మ నరసయ్య, పులిజాల విష్ణు కుమార్, ధనావత్ సైదా నాయక్, జానకమ్మ, గీతా రమణి, కోటేశ్వరరావు, ఏడుకొండలు, విజయభాస్కర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరమ్మ, దశరథ రామ్, బంగారు తదితరులున్నారు.

## ఇందుర్తిలోని పంట పొలాలను సందర్శించిన అగ్రికల్చర్ అధికారులు



మర్రిగూడ,16సెప్టెంబర్,ప్రభాతవార్త:
మర్రిగూడ మండలంలోని ఇందుర్తి పరిధిలోని శివన్నగూడెం గ్రామంలో పత్తి పంట పొలాలను మంగళవారం ఏడిఏ సందర్శించి,రసం పీల్చు పరుగుల ఎర్రనల్లి ఉధృతిని గమనించి రైతులకు మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.వేణుగోపాల్ అవగాహన కల్పించారు. అదేవిదంగా నివారణ చర్యలు వివరించారు.పత్తిలో తామర,ఎర్రనల్లి వంటి రసం పీల్చు పరుగు ఆశించాయని తెలిపారు.ఫిప్రొనిల్ప్లస్ అసిటామిక్లోప్రిడ్ 400గ్రా. లేదా డిఫెంతియురాన్ 400ఎంఎల్ లేదా,క్లోరిఫెనాపైర్ 300ఎంఎల్ ప్లస్ అజాక్సిస్ట్రోబిన్200ఎంఎల్ప్లస్ వేపనూనె 1500పిపిఎం ప్లస్(టీస్టేన్) ఒక లీటర్ చొప్పున నీటిలో కలిసి ఒక ఎకరానికి పత్తి పంటపై పిచికారి చేయాలని తెలిపారు.ఆయన వెంట మర్రిగూడ మండల వ్యవసాయ అధికారి సాహస్,రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు

తుర్కపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :



తుర్కపల్లిలో భువనగిరి జగదేవ్పూర్ జాతీయ రహదారి ఎన్ హెచ్ 161 ఏ ఏ రహదారి ప్రమాదకరంగా మారింది. రహదారి గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు కింది భాగం మట్టి మొత్తం కొట్టుకపోవడం జరిగింది. అధికారులు గమనించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుచున్నారు. ప్రతిరోజు వేలాదిగా వాహనాలు ఈ రోడ్డుపై తిరుగుచుండడంతో ప్రమాదం జరగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

నడిగూడెం,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:




మండలంలోని రత్నవరం గ్రామం చింతల కాలనీలో డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం ప్రజా పోరులో భాగంగా సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా చింతల కాలనీలో సరైన డ్రైనేజీ లేక వీధుల గుండా మురుగు నీరు ప్రవహిస్తూ ఇండ్లలోకి వస్తున్నాయని అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామంలో కుక్కలతో భయ భ్రాంతులకు ప్రజలు గురవుతున్నారని అన్నారు. వీధి దీపాలు లేక గ్రామ ప్రజలు రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడవలసి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీవైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్ సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి కన్నెబోయిన సైదయ్య, సీతానగరం, సతీష్, కన్నెబోయిన ఉప్పలయ్య,దున్న మిన్నయ్య, గోగు లవెంకన్న, కనకం శ్రీను, కుంచం ముత్తయ్య,ఆత్మూరి రోజా పప్పుల ధనమ్మ,సల్లా సుశీల, సూరేపెల్లి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కన్వీనర్‌గా కందుల నర్సింగ్ రావ్

ఆలేరు,సెప్టెంబర్16,ప్రభాతవార్త:
ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన కందుల నర్సింగ్ రావ్ మాదిగను ఎమ్మార్పీఎస్ ఆలేరు మండల నూతన కన్వీనర్‌గా నియమించారు.ఎమ్మార్పియస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు నల్లచంద్రస్వామి మాదిగల సమక్షంలో నియామకపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా కందుల నర్సింగ్ రావ్ మాదిగ మాట్లాడుతూ. నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించేందుకు కృషి చేస్తాను.గ్రామ గ్రామానికీ వెళ్లి ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సంస్థను బలోపేతం చేస్తాను అని తెలిపారు.

## కుక్కలదాడిలో బర్రెదూడ మృతి

చండూరు రూరల్,16సెప్టెంబర్,ప్రభాతవార్త:



చండూరు మండలంలోగల తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గున్‌రెడ్డి రామలింగారెడ్డికి చెందిన గేదెదూడ కుక్కలదాడిలో మృతి చెందింది.గ్రామంలోని కోళ్లఫారం నిర్వాహకులు చనిపోయిన కోళ్లను రోడ్లవెంబడి వేయడంవలన కుక్కలు వీటిని తినడానికి రోడ్ల వెంబడి తిరుగుతూ రోడ్లపక్కన తన వ్యవసాయ క్షేత్రంలోగల కొట్టంలో కట్టివేసిన దూడను కుక్కలు దాడిచేసి చంపివేసినట్లు ఆయన తెలిపారు.తక్షణమే అధికారులు స్పందించి రోడ్లవెంట చనిపోయిన కోళ్లను వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలు,హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి



చండూరు,16సెప్టెంబర్,ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలలు,హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్‌జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం చండూరు ఆర్డీవో కార్యాలయంముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరి కూలిపోతున్నాయని, వెంటనే సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపడా లేవని,నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.వెంటనే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ హాస్టల్స్‌లో అద్దె భవనాలలో ఉన్నటువంటివాటికి సొంత భవనాలు నిర్మించాలని, మూత్రశాలలు, మరుగుదొడ్లు,మంచినీటి వసతి తదితర కనీస వసతులు కల్పించాలని,తలుపులు,కిటికీలు రిపేరు,పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతేఏ ఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు.ఈ ధర్నాలో సంఘం మండల నాయకులు పల్లె రాజు,చరణ్, మహేష్,కిరణ్, మనీషా,సరిత, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలి



కొండమల్లేపల్లి,16సెప్టెంబర్,ప్రభాతవార్త:
హైద్రాబాద్‌లోని నర్సింద్‌లో ఈ నెల 19నుంచి 21వరకు జరిగే ఫోటో ఎక్స్‌పోను విజయవంతం చేయాలని జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ పిలుపునిచ్చారు.మంగళవారం కొండమల్లేపల్లి మండలకేంద్రంలో ఫోటో ఎక్స్‌పో పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సముడం జయరాం,జిల్లా కోశాధికారి మేదరి భాస్కర్,జిల్లా కుటుంబ భరోసా ఇన్చార్జ్ నక్క జానయ్య,మండల గౌరవాధ్యక్షుడు సయ్యద్ పాషా,మండల అధ్యక్షుడు గంధం సురేష్,ప్రధాన కార్యదర్శి చీరం బాబు,గ్యార యాదగిరి,సందీప్‌కుమార్,రమేష్,వెంకట్, మురళి,డీప్లా, పాషా, రామకృష్ణ,శ్రీను,మహేష్,కేశవరెడ్డి,జానీ,తదితరులు పాల్గొన్నారు.






## మెట్టు మారమ్మ మృతదేహానికి నివాళి

. మునుగోడు సెప్టెబర్ 16 ప్రభాత వార్త



మునుగోడు పట్టణం 2వ వార్డులోని గాంధీనగర్ కాలనీకి చెందిన మెట్టు మారమ్మ సోమవారం అకాలమరణం పొందారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించికుటుంబానికి తనవంతు సాను భూతి తెలుపుతూ, ఆర్థిక సహాయంగా రూ.5,000 అందజేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సేవలు నచ్చి ఆయన మార్గంలో నడుస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ"మెట్టు మారమ్మ కుటుంబానికి ఎల్లా వేళలా అండగా నిలుస్తాము" అని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏసరాణి సైదులు, ఏసరాణి యాదయ్య, యాట గౌరయ్య, మెట్టు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహార లోపం లేకుండా చూడవలసిన బాధ్యత అంగన్వాడి టీచర్లదే



మునుగోడు సెప్టెబర్ 16 ప్రభాత వార్త
పుట్టిన ప్రతి బిడ్డకు పోషక ఆహార లోపం లేకుండా చూడవలసిన బాధ్యత అంగన్వాడి టీచర్ల దేనని చండూరు ఆర్డీఓ వందనపు శ్రీదేవి అన్నారు. మంగళవారం ప్రాజెక్టు సిడిపిఓ లావణ్య కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు పోషణ్ బీపడాయి బీ ట్రైనింగ్ నిర్వహించారు. బిడ్డకు పోషణతో పాటు విద్య కూడా ఎంతో అవసరం అన్నారు.మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మంచి పోషకాహారం అందించడంతో పాటు, శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ఉపకరించేలా ప్రీస్కూల్ కార్యకలాపాలను నిర్వహించాలని సూచించారు.సిడిపిఓ లావణ్య కుమారి మాట్లాడుతూ టీచర్లు పిల్లల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా టీచర్లకు ప్రాక్టికల్ యాక్టివిటీస్ నిర్వహించారు. బిడ్డలలో పోషణ అవగాహన పెంచేందుకు ప్రయోగాత్మక పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌నరేష్,ఏసీడిపిఓ వెంకటమ్మ, సూపర్వైజర్లు ఎం.శివేష, ఎం.నాగమణి, ఎన్.సునీత, జే.యాదమ్మ పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యక్తులు గురువులే

మునుగోడు సెప్టెబర్ 16 ప్రభాత వార్త
తల్లిదండ్రుల తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యక్తులు గురువులేనని మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా గురువుల దగ్గర విద్యరించిన వారేనని గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ కొంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటుందని దానిని అధిగమించే ప్రయత్నంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం మాట్లాడుతూ ఈ సంవత్సరం మండలంలో అత్యధికంగా విద్యార్థుల నమోదు జరిగిందని దానికి ఉపాధ్యాయులు గొప్పగా కృషి చేశారన్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యాభివృద్ధి మెరుగుపరచాలన్నారు. అనంతరం జిల్లా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ, కుడుతాల రత్నయ్య, వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెరుకుపల్లి వెంకన్న, కె. బాల ప్రసాద్, జె.బాలరాజు, వి, రాధిక, సిహెచ్. వెంకటయ్య, ఉపాధ్యాయులు జి.నరసింహ, జే.ధనలక్షి ్మ, కె.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.




# సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

**సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్థరహితం**
**సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే**
**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు త్నూ బుచ్చిరెడ్డి ..**
**సిపిఐ 77వ తెలంగాణ సాయుధ పోరాట**



**చందంపేట ప్రభాత వార్త సెప్టెంబర్ 17** నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్ ఆరోపించారు... ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ చందంపేట మండల సమితి ఆధ్వర్యంలో చందంపేట మండలం లోని ముదుదండ్ల, గన్నేర్లపల్లి, గుంటిపల్లి, పోలేపల్లి లో సిపిఐ ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు త్నూ బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్ మాట్లాడుతూ....భూమికోసం,భుక్తి కోసం,తెలంగాణ విముక్తి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సాయుధ పోరాటం చేసి నిజాం నియంత పాలన నుంచి, దొరల, భూస్వాముల అరాచకాల నుండి నాటి తెలంగాణను విముక్తి చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ.సామాన్యులే సాయుధులై భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటం.రాచరికం, భూస్వామ్య వ్యవస్థ మతోన్మాదంపై ఏకకాలంలో సాగిన ఉమ్మడి సమరమది. నిజాం నిరంకుశానికి, భూస్వాముల అరాచకానికి రజాకార్ల రాక్షస కాండకు, వ్యతిరేకంగా జరిగిన ఉధృత సాయుధ పోరాటం అది.సామాన్యులే సాయుధులై చేసిన ప్రతి ఘటన ఇది.రైతులు ఎదిరించి,విద్యార్థులు ఉద్యమించి. మాతృమూర్తులు నడుం బిగించి, అణిచివేతపై పేదవాడు తన కోపాగ్నినే అంకుశంగా ఎక్కుపెట్టిన చిరస్మరణీయ యుద్ధమది, సామాన్యులే ఇంత త్యాగాలు చేసిన అరుదైన ఉద్యమ మని చరిత్రకారులు చెబుతారు. అందుకే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భారతదేశ చరిత్రలో అపురూపమైన స్థానం దక్కించు కుంది. నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, ప్రభుత్వం కపట నాటకము ఆడుతున్నదని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్య క్రమాలు ప్రజలను మభ్యపెట్టెందు కేనని అన్నారు. పటేల్ చీకటి ఒప్పంద ఫలితమే నిజాం రాజుకు గవర్నర్ పదవి.తెలంగాణ సాయుధ పోరాటాన్ని మరియు అమర వీరులను స్మరించుకుందాం... వారి ఆశయ సాధనకు ప్రతిజ్ఞ చేద్దాం.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మరియు అమరుల జీవిత చరిత్రలను.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలుగా చేర్చాలి అని వారన్నారుఈ కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి ఉప్పునుంతల వెంకటయ్య , సహాయ కార్యదర్శి మొగిల్లా వెంగలయ్య, మండల కార్యవర్గ సభ్యులు గుమ్మకొండ శేఖర్ రెడ్డి, మా రెడ్డి కృష్ణారెడ్డి, బడేటి కిష్టయ్య,జూలూరి మహేష్, రామావత్ దేవిలాల్, పెరుమాండ్ల లాలయ్య, రమావత్ శంకర్ నాయక్, కూరాకుల బిక్ష మ్మయ్య, ఏఐఎస ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్ సిపిఐ నాయకులు రేణిగుంట శ్రీనివాస్, పందిరి అలివేలమ్మ,పందిరి పార్వతమ్మ, ఎదుర్ల రాంరెడ్డి, బయ్య హన్మంత్, పగిల్లా బక్కయ్య,రామావత్ ధర్మ తదితరులు ఉన్నారు

# దుగ్యాల ఎరువుల దుకాణ యాజమానికి షోకాస్ నోటీసు

**జారి ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**


**దేవరకొండ సహయ వ్యవసాయ సంచాలకులు ఆర్. శ్రీలక్షి మ్మ**



**పెద్ద అడిశర్లపల్లి,16 సెప్టెంబర్ ప్రభాతవార్త:** ప్రభుత్వ నిర్దేశించిన ధరల కంటే యూరియాను అధిక ధరకు విక్రయించిన షాపు యాజమానికి షోకాస్ నోటీస్ జారీ చేసిన సంఘటన మండలంలోని దుగ్యాల గ్రామంలో మంగళవారం నాడు చోటు చేసుకుంది, దేవరకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.శ్రీలక్షి మ్మ తెలిపిన వివరాల ప్రకారం దుగ్యాల గ్రామానికి చెందిన శ్రీ సాయి హనుమాన్ ఫర్టిలైజర్ షాపు యజమాని ఈ నెల 6వ తేదిన 444 యూరియా బస్తాలను ప్రభుత్వ నిర్దేశించిన ధరల కంటే అధికంగా విక్రయిస్తున్నాడని స్థానిక రైతులు వ్యవసాయ అధికారులకు ఫోన్ ద్వారా కంప్లైంట్ చేయడం జరిగింది, స్పందించిన అధికారులు మంగళవారం నాడు ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సంబంధించిన యాజమానికి షోకాస్ నోటీస్ జారీ చేసి రెండు రోజుల్లో పూర్తి వివరణ ఇవ్వాలని అప్పటివరకు కొనుగోలును నిలుపు చేయాలని వారు ఆదేశాలు జారీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి పీఏ పల్లి మండలం లోని ఫర్టిలైజర్ షాపు యాజమానులు ప్రభుత్వ నిర్దేశించిన ధరల కంటేఎరువులను అధికంగా విక్రయించినట్లయితే ఫర్టిలైజర్ షాపు లైసెన్సును రద్దు చేయడంతో పాటు నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రావుల పాండు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచి ఎరుకల జానయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే వీరేశం

**కట్టంగూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త,**





కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన దివంగత మాజీ సర్పంచ్ ఎరుకల జానయ్య గౌడ్ సతీమణి యర్కల దుర్గమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులైన యరకల రవికుమార్ గౌడ్ (టీచర్), యరకల శ్రీనివాస్ గౌడ్ (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్)లను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి కట్టంగూర్ మాజీ సర్పంచ్ గా యరకల జానయ్యగౌడ్ కట్టంగూరు గ్రామానికి చేసిన సేవలను పార్టీ నాయకులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీరెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, నకిరేకల్ మునిసిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్ గౌడ్, నకిరేకల్ మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, లింగాల వెంకన్న, నూక కిరణ్ కుమార్ యాదవ్, పన్నాల రాఘవరెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, గంటెకంపు లింగయ్య, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఈసం లింగయ్య, ఐతగోని సైదులుగౌడ్, మద్దెల గణేష్,కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కారింగ్ శంకర్, ఐతగోని మల్లిఖార్జున్ గౌడ్, రెడ్డిపల్లి నాగరాజు, మైనం అంబేద్కర్, కొంపెల్లి శ్రీకాంత్, సురేందర్ గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, కుటుంబ సభ్యులు కొల్లు వీరేశంగౌడ్, యర్కల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**పెద్ద అడిశర్లపల్లి,16 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



ఉమ్మడి పీఏ పల్లి మండలం లోని మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 18 మంది ఉపాధ్యా యులను మంగళవారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉమ్మడి పీఏపల్లి మండల విద్యాధి.కారులు ఎ. వెంకటయ్య, సముద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యం లో వారిని ఘనంగా సన్మా నించారు, ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ మండలంలో 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు, ఇలాగే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమానికి సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి తండ్రి పాల్వాయి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమానికి దాత పాల్వాయి రంగారెడ్డి సహకారం అభినందనీయమని వారు అన్నారు, అవార్డు గ్రహీతలు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు పి. జీవన్ కుమార్, కే.విజయభాస్కర్, వి.సతీష్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు సిహెచ్. నాగమణి, ఎస్ రవీందర్ రెడ్డి,ఆర్. వెన్నెల,పి. పద్మావతి, వి. కవిత, కె. శ్రీకాంత్ శర్మ, కె. ఫిలోమినా, టి. యుగంధర్, ఎండి ఫయాజ్ హమీద్, పి.విజయ కల్పన,బి. రాజశేఖర్, పి. నాగరాజు, ఎం. ప్రేమ్ సాగర్, ఆర్ .గోవింద్, కె.లచ్చిరాం లను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ చంద్రమోళి, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా కార్యదర్శి జి రవికుమార్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్న వెంకన్న, ప్రధానోపాధ్యాయులు ఎస్ జగదీశ్వర్ రెడ్డి, ఎన్ శ్రీనివాస్, పి ఆర్ టి యు ఎస్ మండల అధ్యక్షులు కె.మునా, ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి. జీవన్ కుమార్, టి పి యు ఎస్ అధ్యక్షులు జె, శ్రీను తదితరులు పాల్గొన్నారు,

## వేదమంత్రోచరణ మధ్య మహా రుద్రాభిషేకం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 16**



ప్రసిద్ధ హరిహర క్షేత్రం మండలం లోని శ్రీ శ్రీవారి జాల వేణుగోపాల స్వామి దేవస్థానం గోపలాయపల్లి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆరుద్ర నక్షత్రం ని పురస్కరించుకొని మంగళవారం మహన్యాసక పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం అర్చకుల వేదమంత్రో చరణ ల మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతినెల ఆరుద్ర నక్షత్రం రోజున శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామికి మహన్యాసక పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి,కార్యనిర్వాహక అధికారి చిట్టెడి వెంకట్ రెడ్డిలు అన్నారు.

# రజాకార్ దాష్టీకానికి తల్లడిల్లిన గుండ్రాంపల్లి

### నిజాం నిరంకుశ పాలనపై తిరగబడ్డ గుండ్రాంపల్లి
### రజాకార్ మూకల దాడికి మూగసాక్షి గుండ్రాంపల్లి
### నేలకొరిగిన వందల మంది యోధులు
### నేడు తెలంగాణ విమోచనోత్సవం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** నిజాం, నిరంకుశ పాలకుల హింసోన్మాదం. బాషా ఆధిపత్యం, భూస్వామ్యపెత్తందారి శక్తుల దాష్టీకాల నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజు 17 సెప్టెంబరు 1948. హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్ లో విలీనమై నేటికి 77 ఏళ్ల పూర్తయినప్పటికీ తెలంగాణ విముక్తి, విమోచన, విలీనం, విద్రోహం అని ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు. గతేడాది నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది.

భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 వచ్చినప్పటికీ మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలోని కొన్ని జిల్లాల ప్రజలు నిజాం పాలనలోనే కొనసాగారు. కాల్మొక్తా... బాంచన్ దొర అంటూ ఆనాడు తెలంగాణ ప్రజల దయనీయ స్థితిలో ఉండేవారు. నాటి పరిస్థితుల్లో నిజాం నిరంకుశ పాలనలో స్వచ్ఛంద సంస్థ పేరుతో రజాకార్ మూకల ఆగడాలకు విసుగుచెందిన ప్రజలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పూనుకున్నారు. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించి నిజాం సర్కారుకు, చరమగీతం పాడుతామని ఉద్యమించిన సాయుధ పోరాటానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని మృతవీరుల స్మారక స్థూపం. రజాకార్ మూకలు ఈ ప్రాంత ప్రజల ధన, మాన, ప్రాణాలను హరిస్తుంటే ఆఊరు తల్లడిల్లిపోయింది. నేడు 77వ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నాడు ఖాసీం రజ్వీ ఆధ్వర్యంలో రజాకార్ మూకలు గుండ్రాంపల్లి గుండెపై ఏర్పరిచిన గాయాల వేదన, నాటి పరిస్థితులపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

## రజాకార్ ఓ స్వచ్ఛంద సంస్థ

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన అనంతరం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి నిజాం రాజు విముఖత వ్యక్తం చేయడంతో భారత ప్రభుత్వం నుంచి ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుందనుకొని నిజాం ప్రభుత్వానికి అండగా ఉంటామని 194748 సంవత్సరంలో ఖాసీంరజ్వీ సారథ్యంలో మజ్లీస్ ఇత్తేహదుల్ ముసల్మాన్ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి, నిజాం అండతో వాలంటీర్లను నియమించింది. అందులో పని చేసే కార్యకర్తను రజాకార్ (స్వచ్ఛంద కార్యకర్త) అని పిలిచేవారు.

## లక్ష్యాన్ని మరిచి.. దాడులకు తెరలేపిన రజాకార్లు

నిజాం ప్రభుత్వానికి అండగా ఉంటామని ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆచరణలో తమ లక్ష్యాన్ని మరిచి ఆయుధాలను సమకూర్చుకొని, గడీలను ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ ప్రాంతంలోని నిజాం ఆధీనంలోని గ్రామాలపై దాడులు చేస్తూ దౌర్జన్యానాలకు తెరలేపారు. ప్రజల నుండి పెద్ద ఎత్తున పన్నులు వసూలు చేయడం, చెల్లించని వారిపై దాడులు చేసేవారు. పేద, ధనిక అనే తేడా లేకుండా, మహిళలను వివక్షణ రహితంగా దాడులకు గురి చేస్తూ, అత్యాచారాలు, దోపిడీలకు పాల్పడ్డారు.

## దౌర్జన్యాలకు శ్రీకారం చుట్టిన సయ్యద్ మక్బూల్...

సూర్యాపేట తాలూకాలోని వర్ధమానకోటకు చెందిన సయ్యద్ మాక్బూల్ ( సైదిమోల్) అక్క చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లిలో ఉండేది. నిజాం సైన్యంలో ఉద్యోగం చేసుకునే మక్బూల్ తన భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో తన ముగ్గురు కుమారులను తీసుకొని గుండ్రాంపల్లిలోని తన అక్క ఇంటికి వచ్చాడు. బ్రతుకుతెరువు కోసం ఇదే మండలంలోని ఏపూరు గ్రామంలోని ఓ భూస్వామి వద్ద పనిలో చేరాడు. కొద్ది కాలానికే రజాకార్లతో కలిసి దళ సభ్యుడిగా గ్రామంలో అనేక అరాచకాలు, మతమార్పిడులు, భూ ఆక్రమణలకు పాల్పడుతూ బురుజును ( ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలగా కొనసాగుతోంది) నివాసంగా ఏర్పాటు చేసుకున్నాడు. ఆనాటినుండి మక్బూల్ అరాచకాలకు శ్రీకారం చుట్టారు. మక్బూల్ అరాచకాలకు వ్యతిరేకంగా గుండ్రాంపల్లి కేంద్రంగానే భారత కమ్యూనిస్టు పార్టీ ఆత్మరక్షణ దళాలను ఏర్పాటు చేసుకొని, నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు తమ పోరాటాన్ని నడిపించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం సర్కారుకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. ఆంధ్ర మహాసభ పేరుతో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలను రక్షించేందుకు సాయుధ పోరాటంలో గుండ్రాంపల్లి, ఏపూర్, రెడ్డిబావి, సైదాబాద్, గుండ్లబావి, పంతంగి, ఆరెగూడెం, పలివెల, వెలిమినేడు, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, ఎలికట్టె గ్రామాలకు చెందిన యువకులు దళాలుగా ఏర్పడి రజాకార్లకు ఎదురొడ్డి దాడులు చేసేవారు. దీనిని సహించని మక్బూల్ తిరుగుబాటుదారులపై దాడులు చేశాడు. ఒకసారి అతని దాడిలో దొరికిన వందల మంది యువకులు, రైతులను గుండ్రాంపల్లిలో బంధించి కత్తులతో తలలు కోసి మృతదేహాలను గ్రామం నుంచి ఏపూరు గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న బావిలో పడేశాడు. నాడు (26




మందిని మాత్రమే గుర్తించారు). ఈ సంఘటనతో సాయుధ పోరాటంలో పాల్గొంటున్న వారు తమ పోరాటాలను ఉధృతం చేశారు. సయ్యద్ మక్బూల్ ఆధ్వర్యంలో రజాకార్ల సేనలు కొనసాగించిన అఘాయిత్యాలకు నెత్తుటి సాక్ష్యంగా నిలిచింది గుండ్రాంపల్లి గ్రామంలోని తెలంగాణ మృత వీరుల స్మారక స్థూపం.

## సయ్యద్ మక్బూల్ పై సాయుధ దళాల దాడులు

గ్రామాల్లో మక్బూల్ చేసిన అరాచకాలను ఎదిరిస్తూ సాయుధ పోరాట దళాలు రెండుసార్లు దాడులు జరిపాయి. మునుగోడు మండలం పలివెలకు చెందిన కమాండర్ కొండవీటి గురున్నాథరెడ్డి, మరికొందరు 1948 జూన్ 19న గుండ్రాంపల్లిలోని మక్బూల్ ఇంటిని చుట్టుముట్టి కాల్పులు జరిపారు. ఆ దాడిని గ్రహించిన ఆయన తప్పించుకున్నాడు. దీంతో దళాల్లో పాల్గొన్న యువకులు అజ్ఞాతంలోకి వెళ్లారు. వీరు మరోసారి జరిపిన దాడుల్లో తన ఇంటి మిద్దెపై తన రెండో భార్యతో ఉన్న మక్బూల్ చేతి గాయంతో తప్పించుకోగా, అతని భార్యను చంపారు. ఈ ఘటనతో కసి పెంచుకొని హైదరాబాద్ నుంచి మరికొంతమంది రజాకార్ మూకలను పిలిపించుకుని ప్రతీకారంగా దాడుల్లో పాల్గొన్న వారి ఇళ్లపై దాడులు చేస్తూ గ్రామంలో మరిన్ని దాడులకు పాల్పడ్డాడు. వామపక్ష దళానికి సమాచారం అందించారని అనుమానంతో గుండ్రాంపల్లి పరిసరాల్లోని పల్లెలకు చెందిన దాదాపు వందల మంది యువకులు, రైతులను బంధించి కత్తులతో తలలు కోసి మృతదేహాలను గ్రామం నుంచి ఏపూర్ కు వెళ్లే దారిలో ఉన్న బావిలో పడేశాడు. అనంతరం 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేస్తున్నట్లు నిజాం రాజు ప్రకటించడంతో మక్బూల్ ఇల్లు ఖాళీ చేసి అర్ధరాత్రి హైదరాబాదు వెళ్లి, ఆ తర్వాత పాకిస్తాన్ పారిపోయినట్లు ప్రజలు చెప్పుకుంటారు. నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో నిజాం, నిరంకుశ పాలనకు రజాకార్ల దౌర్జన్యాల నుండి గుండ్రాంపల్లి గ్రామంతో పాటు తెలంగాణ ప్రాంత ప్రజలకు విముక్తి కలిగింది. నాటినుండి ఈ స్మారక స్థూపం వద్ద తెలంగాణ విమోచనదినంగా తెలంగాణవాదులు, కమ్యూనిస్టులు అమరవీరులకు నివాళులర్పిస్తూ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఇక్కడి నుండి ప్రారంభం అవుతున్నాయి.

## అమరవీరుల స్మారక స్థూపం నిర్మాణం..

నాటి సాయుధ పోరాటంలో అమరులైన వందల మందిని బావిలో పడేసిన చోట తొలిసారిగా 1985లో సీపీఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక స్థూపాన్ని నిర్మించి ఆవిష్కరించారు. స్థూపం చిన్నగా ఉండటంతో 1993 జూన్ 4వ తేదీన మరోసారి నిర్మించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా స్థూపాన్ని తొలగించగా మసీదుకు ఎదురుగా (ప్రస్తుతం ఉన్నది) నూతనంగా 11 జూన్ 2016న నిర్మించారు. ఈస్థూపాన్ని దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధానకార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అమరులైన వారిలో 26మందిని మాత్రమే గుర్తించి వారి పేర్లను స్థూపంపై శిలాఫలకంలో లిఖించారు. నాటి నుండి ఈ స్థూపం వద్దనే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోరాట యోధులను స్మరిస్తూ, నివాళులర్పించడం ఆనవాయితీ జరుగుతుంది.

## మారిన గ్రామ ముఖచిత్రం..

నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రంగా ఉన్న గుండ్రాంపల్లి గ్రామం నేడు సుమారుగా 4వేలకు పైగా జనాభా ఉండగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం, ఆంగన్వాడీ కేంద్రాలు, పీఏసీఎస్, తెలంగాణ వికాస్ బ్యాంకు కలిగి ఉంది. అంతేకాకుండా ఈ గ్రామ పరిధిలో పలు రకాల పరిశ్రమల ఏర్పాటై పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీంతో పాటు వివిధ వివిధ రకాల వ్యవసాయ పంటలు పండుతున్నాయి. ఈ గ్రామం మీదుగా జాతీయ రహదారి65 వెళ్తుండడం హైదరాబాద్ కు దగ్గరలో ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకొని ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది.

## తెలంగాణ ఉద్యమంలోనూ ప్రత్యేక స్థానం..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ గుండ్రాంపల్లి గ్రామస్తులు కీలక పాత్ర పోషించారు. ఈ గ్రామానికి చెందిన సీపీఐ గ్రామ వ్యవస్థాపక సభ్యుడుచెరుకు ఉషాగౌడ్ కుమారుడు తెలంగాణ ఉద్యమకారుడు, పీడీయాక్ట్ కేసులను ఎదుర్కొన్న డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యమంలో పాల్గొన్నారు. 2017లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సైతం ఈ గ్రామాన్ని సందర్శించి అమరుల కుటుంబాల నివాసాలకు వెళ్లి సన్మానించి వారితో నేరుగా మాట్లాడారు. అలాగే హైదరాబాద్లో బీజేపీ



ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన ఉత్సవాల్లో నాడు గుండ్రాంపల్లిలో జరిగిన ఘటనలను ప్రదర్శిస్తున్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన గుండ్రాంపల్లి గ్రామ చరిత్రను ఇటీవల యాట సత్యనారాయణ దర్శకత్వం వహించిన రజాకార్ చిత్రంలో సైతం చూపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు తెలంగాణ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను ఏటా గుండ్రాంపల్లిలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ప్రారంభించడం ఆనవాయితీగా మారింది.

## తెలంగాణ విమోచనంపై రాజకీయం.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడంపై రాజకీయ పార్టీలు విభిన్నమైన వైఖరిని అవలంబిస్తున్నాయి. ముస్లింల పాలన నుండి హైదరాబాదు రాష్ట్రం విముక్తి అయిన సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని బీజేపీ ఎంతో కాలంగా డిమాండ్ చేస్తుంది. అయితే ఈడిమాండ్ ను అధికారంలో ఉన్న ఏ పార్టీలు అంగీకరించడం లేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సెప్టెంబర్ 17 న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకలు నిర్వహించగా, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ సెప్టెంబర్ 17న విమోచన దినంగా కాకుండా ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించి వేడుకలను నిర్వహిస్తోంది.

## గుండ్రాంపల్లి చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**గరిషె శేఖర్ (చిట్టిబాబు), గుండ్రాంపల్లి**



రజాకార్లకు, నిజాం నవాబు ఆగడాలకు వ్యతిరేకంగా బృహత్తర పోరాటం చేసిన గుండ్రాంపల్లి గ్రామ చరిత్రకు ప్రభుత్వాలు తగిన గుర్తింపునిచ్చి, భావితరాలకు తెలిపే విధంగా పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి. గ్రామంలో స్మృతి వనాన్ని నిర్మించి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని గ్రామంలోనే ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

## నమస్తే పెట్టలేదని మగ్బూల్ కొట్టాడు

**నమ్ముల బుచ్చయ్య, గుండ్రాంపల్లి**



ఐదేళ్ల వయసున్నప్పుడు ఒకరోజు నేను ఆడుకునే సమయంలో మక్బూల్ ఎదురయ్యాడు. తనకు నమస్తే పెట్టలేదని చెంపమీద కొట్టాడు. మక్బూల్ గ్రామంలో అనేక అరాచకాలు చేస్తూ ఎంతోమంది ధన, మాన ప్రాణాలను హరించాడు. ఆయనకు వ్యతిరేకంగా పనిచేసే వారినందరినీ చంపి బావిబొందలో పడేశాడు. మక్బూల్ కు భయపడి అందరూ ఊరు విడిచి అజ్ఞాతంలోకి వెళ్లారు. భారత ప్రభుత్వ మిలిటరీ గ్రామంలోకి వస్తుందనే సమాచారం తెలుసుకుని మాఊరి నుండి పారిపోయాడు. నిజాం పరిపాలన ముగిసిన తర్వాత అందరం ప్రశాంతంగా జీవిస్తున్నాము.

## స్థూపం నిర్మాణంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది

**మిద్దెల మల్లేశం గౌడ్, మాజీ సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి, గుండ్రాంపల్లి**



ప్రపంచ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నేను ప్రత్యక్షంగా పాల్గొనలేక పోయినా నాటి పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల స్మారకార్థంగా సీపీఐ గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేసిన కాలంలో ఆపార్టీ గ్రామ వ్యవస్థాపక సభ్యులు చెరుకు ఉషాగౌడ్, నమ్ముల యాదగిరి, కన్నయ్య రాములు, బొడిగె బుచ్చయ్య, మిద్దెల అంజయ్య, గోపగోని సత్తయ్య, పంతంగి శంకర్, నమ్ముల రాములుతోపాటు పలువురి సహకారంతో తొలిసారిగా 1985లో స్మారక స్థూపాన్ని నిర్మించడంలో నాభాగస్వామ్యం ఉండటం ఎంతో సంతోషంగా ఉంది. ఇది నాజీవితంలో మర్చిపోలేని అనుభూతిని కలిగిస్తుంది. సాయుధ పోరాట స్ఫూర్తితో యువత పోషలిస్టు వ్యవస్థ ఏర్పడడానికి కృషి చేయాలి.

# తెలంగాణ సాయిధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్

*బీబీనగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు.సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని బ్రాహ్మణపల్లిలో కొమ్మిడి కోదండర్నా రెడ్డి (పెద్దన్న), స్వాతంత్ర సమరయోధులు కొలను శివారెడ్డి, రాఘవపురం గ్రామంలోని జంగా ఎల్లయ్య, వంగరి సీతయ్య స్థూపలకు మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ 1947 సెప్టెంబర్ 11న రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మాఖ్దూం మొయినుద్దీన్ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రోజు అని తెలిపారు. నిజాం తాబేధారలుగా, జాగిర్దారులు, దొరలు, దేశముక్ లు, భూస్వాములు, విచ్చలవిడిగా దోపిడీ దౌర్జన్యాలు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సమర శంఖం పూరించారన్నారు. 4 వేల మంది అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిజం రాజుని గద్దె దించి తెలంగాణను భారత యూనియన్ లో విలీనం చేశారని, నాటి కమ్యూనిస్టు నాయకుల పోరాట ఫల్నితగానే 10



లక్షల ఎకరా భూమి ప్రజల సొంతమైందన్నారు. ఇంతటి చరిత్ర కలిగిన పోరాటాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, సహాయ కార్యదర్శి సార కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, ఉప్పునుతల నర్సింహ్మా, చీరే అంజయ్య, కడెం బీరప్ప, వడ్డె సాయిలు, చేరే కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి



*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 16*

ప్రభాతవార్త: సెప్టెంబర్ 17న నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ ఆగస్టు 15 1947న భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ దేశం నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతత్వం రజాకార్ల ఆకృత్యాల మధ్య నలిగిపోయిందని,నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే శిక్షి ంచేయవారని ఇలా చెప్పుకుంటూ పోతే నిజాం ప్రభుత్వం లో తెలంగాణ ప్రజలు నరకం అనుభవించారని తెలంగాణ రాష్ట్రం సహా మహారాష్ట్ర కర్ణాటకలోని పలు జిల్లాలతో కూడిన హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ససేమిరా అన్న నిజాం సొంత ఇస్లామిక్ దేశంగా ఉండాలని భావించి హైదరాబాదును కలిపే ప్రయత్నం చేశారాని నియంతృత్వాన్ని ఎదిరించిన ఇక్కడి ప్రజలు వీరత్వానికి ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ ఆక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తోడవడంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న దేశాన్ని విడవడంతో స్వాతంత్రం లభించిందని అన్నారు. 2014 లో స్వరాష్ట్రం సాధించిన తర్వాత సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించుకోవచ్చు అని ప్రజలు ఆశించినప్పటికి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వంద వైఖరి వల్ల తెలంగాణ ప్రజల ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్, కర్నాటి ధనంజయ, దాసరి మల్లేశం, పడమటి జగన్మోహన్ రెడ్డి, ఏలె చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, గూడూరు నర్రోతం రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శిలు మేడి కొటేష్ , తడిసిన మల్ల రెడ్డి, మాయ దశరథ విజయ భాస్కర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మా రావు, మీడియా కన్వీనర్ ఆకుతోట రామ కృష్ణ, సుధాగాని ఉదయ్, భువనగిరి పట్టణ అధ్యక్షుడు , మండల అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి, మేకల రవీందర్, రెడ్డి, డీఎల్ఎన్ గౌడ్, సుర్వి శ్రీనివాస, మాయదశరద, పట్నం కపిల్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు మార్కెట్ రేటు చెల్లించాలి

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, వినతి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

:రంగారెడ్డి జిల్లా గౌరెల్లి నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి930 రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బుక్ వాల్యూ కాకుండా బహిరంగ మార్కెట్ రేటు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న పోచంపల్లి వలిగొండ మండలాలకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి వలిగొండ మండలాలకు సంబంధించి 15 గ్రామాలలో 455 ఎకరాలు భూసేకరణ చేసి 42 కిలోమీటర్ల పొడవున జిల్లా గుండా రహదారి నిర్మాణం కానున్నదని అన్నారు. బహిరంగ మార్కెట్లో



ఎకరం కోటి నుండి మూడు కోట్ల వరకు ధర పలుకుతుంటే రెవెన్యూ అధికారులు మాత్రం ఎకరాకు 24 లక్షలు మాత్రమే ఇస్తామని చెప్పడం సమంజసం కాదని దీన్ని పున పరిశీలన చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు,రైతులు కళ్లెం రాఘవ రెడ్డి,సామ మధుసూదన్ రెడ్డి,పాక మల్లేశ్ యాదవ్,గూడూరు బుచ్చి రెడ్డి,భూపాల్ రెడ్డి, బాణాల ఎల్లారెడ్డి,వారల శేఖర్ రెడ్డి, వారల సుదర్శన్ రెడ్డి దితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం పడి కాపులు

*వలిగొండ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని పిఏసిఎస్ సెంటర్ కు యూరియా వస్తుందని తెలుసుకున్న రైతులు మంగళవారం పడి కాపులు కాస్తూ ఉదయం 6 గంటల నుండి క్యూ కట్టారు. ఎట్టకేలకు అధికారులు వచ్చి ముందుగా టోకెన్ తీసుకోవాలని ఒకరికి ఒక బస్తా మాత్రమే యూరియా అందిస్తామని అనడంతో కుటుంబ సభ్యులు అంతా ఇల్లు,అకిలి వ్యవసాయం విడిచి బస్తా యూరియా కోసం బారులు తీరారు. ఈ ఒక్క బస్సు తీసుకొని ఏం చేసుకోవాలని రైతులు ఆగ్రహం చెందగా పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ చేశారు. సంబంధిత వ్యవసాయ అధికారులు రైతులతో మాట్లాడుతూ రైతులందరికీ త్వరితగతిన యూరియా అందేలా చొరవ తీసుకుంటాం ఆందోళన చెందవద్దని రైతులకు భరోసా అందించారు.






# విష సర్పాలకే ప్రాణ రక్షణ కల్పిస్తున్న స్నేక్ వెంకటే్

*రామన్నపేట, సెప్టెంబర్ 16 ప్రభావార్త*



పాములు ప్రకృతికి ఎంతో అవసరం అని స్నేక్ వెంకట్ తెలిపారు. మండలంలోని జన ంపల్లిలో ఓ ఇంటి వద్ద ప్రవేశించిన నాలుగు అడుగుల తాసు పామును వెంకటేష్ సమాచారం మేరకు గ్రామానికి వచ్చి పామును మంగళవారం పట్టుకొని అడవి ప్రాంతంలో వదిలేశాడు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ చిన్ననాటి నుండి పాములను చంపడం కాకుండా వాటికి ప్రాణం బిక్ష పెట్టాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. బంధించిన పాములను జనావాసాలకు దూరంగా వదిలిపెడతామని తెలిపారు. సంఘటన జరిగిన సందర్భంలో పలువురు వెంకటేష్ ని అభినందించారు తనను సంప్రదించాలంటే ఈ నెంబర్ ను, నెంబర్: 7995588770 సంప్రదించాలని వెంకటేష్ కోరారు.

# పర్యావరణం కాపాడటంలో మేమే ముందుంటాం

*రామన్నపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*




:పర్యావరణం కాపాడటంలో మేమే ముందు ఉంటామనీ వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. మంగళవారం నాడు ఆ పనులను సంస్థ ప్రతినిధి అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య హాజరై పనులను పరిశీలించి, విద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థ చేసిన వాటర్ హార్వెస్టింగ్ ఫిట్, మెడిసినల్ ప్లాంటేషన్, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్ పనుల ఉపయోగం, విధానం విద్యార్థులకి తెలియజేశారు. రానున్న కాలంలో మొక్కలు పెంచని యడల ఎంతో ప్రమాదం పొంచి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల ప్రాంగణం, ఇంటి వద్ద, కుటుంబ చేత మిత్రులు, బంధువులకు తెలియజేసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అలా చేసినప్పుడే ప్రమాదం నుండి బయట పడవచ్చని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులు పర్యావరణం కలుషితం అయి ఎన్నో రోగలపాలు అవుతున్నమని, దాని నుండి బయటపడాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఆర్డినేటర్ బత్తుల గణేష్, అధ్యాపక బృందం, విద్యార్డులు పాల్గొన్నారు.

# ఎల్లయ్య కుటుంబానికి హార్దిక సాయం.

*తిరుమలగిరి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన పుల్లూరి.ఎల్లయ్య అనారోగ్యంతో మరణించాడు విషయం తెలుసుకున్న బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న వారి అంతిమ యాత్ర లో భాగంగ అంబేద్కర్ యువజన సంఘంవెలిశాల ఆధ్వర్యంలో "బహుజన యుద్ధనౌక ఏపూరి.సోమన్న వారి కుటుంబ సభ్యులకు రూపాయలు "10000. పుల్లూరి రమణ కు అందజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి కుటుంబానికి అండగా ఉన్నామని అధర్యపడవద్దని ఆయన భరోసా ఇచ్చా డు




## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం

మాడుగులపల్లి, సెప్టెంబర్ 16(ప్రభాతవార్త)

ఇందిరమ్మ రాజ్యంలోనే నిజమైన పేదలకు లబ్ది చేకూరనుందని, పేదలకు సొంతఇంటి కల కాంగ్రెస్ తోనే సాధ్యమని, గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు,ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రజా పాలనలోనే పేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని,పాములపాడు గ్రామంలోమొదటివిడత లోనే,45 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి సహకారం తో మంజూరి చేయించి,మంగళవారం లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల ను, కాంగ్రెస్ గ్రామశాఖ



అధ్యక్షులు నబ్బు హరికృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు మాండ్రా గిరి యాదవ్ ల చేతుల మీదుగా అందచేశారు.ఇంది రమ్మ ఇండ్ల మంజూరిలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన ఎమ్మెల్యే కు, అధికారులు ఎంపిడిఒ కు, హౌసింగ్ ఎ ఈ కి, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ లకు ధన్యవాదాలు తెలిపారు.

## నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన ఘనత కమ్యూనిస్టులదే

మాడుగులపల్లి, సెప్టెంబర్ 16(ప్రభాత వార్త)



సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ రైతాంగ సాధ్యమైందని భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాట ఫలితంగానే తెలంగాణ ప్రజల కు, నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిందని, కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానె నిజాం నిరంకుశత్వాన్ని పరాపంచలు చేయడం సాధ్యమైందని, వారి పోరాట త్యాగల పలితంగానే, తెలంగాణ విముక్తి అని సీపీఎం మండల కార్యదర్శి పుల్లెం ల శ్రీకర్ మాట్లాడారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరిపించాలి

ఆత్మకూరు (ఎం),సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

మాజీ కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో తెలంగాణలో రజాకారుల నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కల్పించి దేశంలో అంతర్భాగం చేసినటువంటి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు అధికారికంగా జరిపించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో లావణ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ప్రాధాన్యాన్ని తప్పుదారి పట్టించేలా గత ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ సమైక్యతా దినోత్సవంగా, ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా వేడుకలను అధికారికంగా నిర్వహించారు. పక్కదారి పట్టించే మారుపేర్లతో కాకుండా సెప్టెంబర్ 17 వేడుకలను తెలంగాణ విమోచన దినోత్సవంగానే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం కురుమ సంఘం అధ్యక్షులుగా కోరే లక్ష్మణ్, ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా పంజాల



వివేకనంద్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనందుకుగాను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బందారు సత్యనారాయణ, మండల బీజేవైఎం అధ్యక్షులు పైల్ల ప్రశాంత్, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, జిల్లా నాయకులు మజ్జిగ నరేష్, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, మండల నాయకులు బబ్బూరి శివలింగం, బాల నర్సయ్య గౌడ్, కోరే లక్ష్మణ్, మైనారిటీ నాయకులు అబ్బాస్, బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, పంజాల వివేకానంద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పై కేటీఆర్ వ్యాఖ్యలు అర్ధరహితం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త:

అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజాసేవ లక్ష్యంగా పలు సామాజిక, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న మచ్చలేని నాయకుడు మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) పై బారాస కార్యనిర్వాక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన విమర్శలు అర్థరహితమని ఎంపీటీసీల సంఘం నాయకులు బెజ్జం సాయి అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా సరఫరా లో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా, నిరక్ష్యంగా వహించకుండా



స్వయంగా యూరియా పంపిణీ పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్ పై రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న వ్యాఖ్యలు గర్హనీయమన్నారు. యూరియా పై తన గన్మెన్ పై వచ్చిన ఆరోపణలను ఉన్నతాధికారులకు తెలియజేసి నిజాయితీని చాటుకున్నారన్నారు. ఎమ్మెల్యే బీఎల్ఆర్ రాజకీయాలు చేసి పదవిని అడ్డం పెట్టుకొని సంపాదించాల్సిన అవసరం లేదని, తాను కష్టార్జితంతో సంపాదించిన డబ్బులతోనే సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.

## వికలాంగులు,చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలి

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లను వెంటనే పెంచాలని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లావణ్యకు పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు రూ.6000 పెన్షన్, చేయూత పెన్షన్ దారులకు రూ.4000 పెన్షన్ పెంచే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి 20 నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఉండటం 45 లక్షల మంది పెన్షన్ దారులను, కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న 10లక్షల మందిని అన్యాయం చేయడమే అని, తక్షణమే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా ఈరోజు తాహశీల్దార్ ముట్టడి వికలాంగులు, చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో ముట్టడించామని,ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాది మంది పెన్షనర్లు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా నిమ్మకు నిరెత్తినట్లు



వ్యవహరిస్తున్నారని వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఈనెల 20వ తారీఖున గ్రామ గ్రామాన నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని అన్నారు. 45 లక్షల మంది వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇదే వైఖరితో నిరక్ష్యంగా ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు యాస వెంకట్ రెడ్డి, పరకాల సతీష్ గౌడ్, మందుల నారాయణ, దంతురి వెంకటేష్, చిన్నం మల్లేష్, ఏషాబోయిన శ్రీలత, దుప్పల్లి లక్ష్మీ, బద్దుల గౌరమ్మ, వృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు గట్టు రాములు మాదిగ, కోల మల్లేష్ గౌడ్, బొక్క యాది రెడ్డి, ఎలిమినేటి యాదయ్య, వేముల మల్లయ్య, నాతి భిక్షపతి గౌడ్, జామాండ్ల మల్లయ్య, మజ్జిగ ఐలయ్య, రాచమళ్ళ రవి,మందుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

మండలంలోని కూరేళ్ల గ్రామానికి చెందిన నన్నూరి పెంటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. వారి కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో కూరెళ్ళ తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో వారి కుటుంబానికి పరామర్శించి రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, మండల రైతు విభాగం అధ్యక్షుడు పుట్ట నర్సిరెడ్డి, మండల నాయకుడు మోతే యాదగిరి రెడ్డి, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్, నాయకులు గుండా బాలాజీ, బూరుగు భాషయ, కన్నెబోయిన శంకరయ్య, వేట ప్రభాకర్ రెడ్డి, మోతే నందా రెడ్డి, కోరకువ్వల మహేష్, భాషబోయిన యాదగిరి, మాలి శంకర్ రెడ్డి, వేట వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి

గుండాల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నేతృత్వంలో జరిగిందని, ఆ పోరాట వారసత్వం నేటి యువతకు ఆదర్శప్రాయంగా నిలవాలంటే తప్పనిసరిగా పాఠ్యపుస్తకాలలో చేర్చాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవం పురస్కరించుకుని సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సుద్దాల, తుర్కలశాపురం, మరిపడిగ,అనంతారం తదితర గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి అమరవీరుల స్థూపాల వద్ద జెండా ఆవిష్కరణలు చేశారు.రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూమ్ మోహినుద్దీన్, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ నేతృత్వంలో సాగిన పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు నేతలు కొనియాడారుఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర ,మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య లు మాట్లాడుతూ రైతాంగ పోరాట చరిత్రను తరాల తరబడి చదువుకునేలా చేయడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు శంషుద్దీన్, మండల కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, శ్రీను,ఉప్పులకొమురయ్య, స్వామి, యాదయ్య, ముంత మల్లయ్య, బోయిని బక్కయ్య, సిహెచ్. యాదయ్య తదితర సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేవాదాయ శాఖ పరిధిలోకి చేరనున్న తాడువాయి శివాలయం



**మునగాల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో శీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోకి చేర్చాలని గ్రామస్తులు దేవాదాయ శాఖ అధికారులకు విన్నవిస్తూ సోమవారం ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ చేశారు. శాతావహన కాలంనాటి నుంచి ఉన్న తాడ్వాయి శీ భ్రమ రాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం శిధిలవస్త లో ఉన్నందున, దేవాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టెందుకు గ్రామస్తులంతా ఐక్యమై ఇటీవల సమావేశం నిర్వహించి నూతన దేవాలయ పునర్ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. తమ దేవాలయాన్ని నూతనంగా పునర్నిర్మానం చేసుకునేం దుకు నిధుల విడుదల కోరుతూ దేవాదాయ శాఖ నుండి త్వరగా ఆదేశాలు ఇవ్వవలసిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదా య శాఖకు విన్నవించినట్లు గ్రామానికి చెందిన దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామస్తుల అభ్యర్ధన మేరకు త్వరలో దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖలో చేర్చి క్షేత్రస్థాయిలో గ్రామంలోని దేవాలయాన్ని పరిశీలించేందుకు దేవాదాయ శాఖ అధికారులు రానున్నట్లు సమాచారం తెలిసింది.

# టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు



**మునగాల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేసే టిఎస్ యుటిఎఫ్ సంఘంలో ఉపాధ్యాయులు సభ్యులుగా చేరాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, మరియు మండల పరిధిలోని కొక్కిరేణి జెడ్పిహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాల, మునగాల, గణపవరం, బరాకత్ గూడెం, ముకుందాపురం, ఆకుపాముల, నారాయణ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల లో మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఉపాధ్యాయుడు టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వం కలగాలన్నారు. అందులో భాగంగా సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిపాండురంగాచారి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విక్రమ్ రెడ్డి, హుస్సేన్, తొగరు ప్రవీణు, లక్ష్మణా చారి, రామకృష్ణ నాయక్ ,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**చిలుకూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి 2025 గాను ఉత్తమ మండల ఉపాధ్యాయులుగా పురస్కారాలు మంగళవారం అందుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మాన గ్రహీతలు జనార్దన్ రావు ఆశ్చర్యగూడెం. స్వామి రామాపురం సామ్సంగ్ చిలుకూరు సజ్జన కుమారి చిలుకూరు భవాని ఏ బి నగర్ రామాపురం రామ నర్సయ్య బేతవోలు రామాంజనేయులు పోలేని గూడెం పుల్లారావు మాధవ గూడెం శైలజ జెర్రీ పోతుల గూడెం శ్యాంసుందర్ నారాయణపురం మండల ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. మండల విద్యాధికారి గురవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు తహసీల్దార్ ధ్రువ కుమార్ వివిధ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



***హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త :***

ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై బండి మోహన్ బాబు అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ టౌన్ హాల్ లో ఐ ఎన్ టి యు సి అనుబంధం లోకల్ ఆటో యూ నియన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ అండ్ ఓనర్స్ ప్రతి ఒక్కరూ లైసెన్సు తోపాటు వాహన ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఖాకీ చొక్కా ధరించాలని, మద్యం, మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి నియోజక వర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య మండల అధ్యక్షులు మేళ్ల చెరువు ముక్కంటి ఏ వన్ లోక ల్ ఆటో యూని యన్ అధ్యక్షు లు షేక్ రఫీ, ఉపాధ్యక్షులు పచ్చి పాల లింగరాజు, రాంబాబు కొ ల్లూరి రాము, బల్వత్ సింగ్. ఫ్రెండ్స్ లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు కరణం గోపి, ఉపా ధ్యక్షులు జక్కుల కృష్ణ, లతీఫ్ చెడపంగు సాయి, బైరు సతీష్, శివ, తారక్ తదితర ఆటో డ్రై వర్లు పాల్గొన్నారు

# విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే..



***హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త***

ఈ డిజిటలైజేషన్ యుగములో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత ఉపాధ్యాయులదేనని మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హుజూర్ నగర్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ రేపటి భావి భవిష్యత్ తరానికి ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని అన్నారు. ఈ డిజిటలైజేషన్ యుగములో విద్యార్థులను ఎంతో గొప్పగా తీర్చిదిద్ది , సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన 17 మంది ఉపాధ్యాయులను శాలువా, మెమెంటో పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, పెనుగొండ శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాస్ రెడ్డి, దాడి నర్సిరెడ్డి, జహర్ అలం, మఠంపల్లి మండల విద్యాధికారి వెంకటాచారి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంకతి అప్పయ్య, వేముల శ్రీనివాస్ ,రాజశేఖర్ రెడ్డి ,అత్తి వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.






# ఘనంగా హిందీ దివస్



***నేరేడుచర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త***

నేరేడుచర్ల లోనిపీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, హిందీభాషోపాధ్యాయిని ఎం నాగమణి లు మాట్లాడుతూ భారతావనిలో అత్యధికులు మాట్లాడేభాషహిందీఅని, స్వాతంత్రోద్యమసమయంనుండిభారతసమాజాన్నిఏకంచేయడానికిహిందీఎల ాదోహదపడిందనేవిషయాన్నివివరించారు. విద్యార్థులభావిపురోభివృద్ధికి హిందీభాషాపరిజ్ఞానం, భాషానైపుణ్యాలు పెంపొందించుకోవలసిన ఆవశ్యకఉందన్నారు. ఈసందర్భంగాఏక్ భారత్ శ్రేష్ఠభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి దేశంలోవిభిన్నభాషలు, సంస్కృతులు ప్రాంతాలమధ్య సమన్వయం కోసం, విద్యార్థుల్లో జాతీయసమైక్యతభావనలను పెంపొందించేందుకు"ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"తోడ్పడుతుందనీ అన్నారు, తెలంగాణ రాష్ట్రానికి అనుసంధానించబడ్డ హర్యానా రాష్ట్రప్రజలభాష, వేషధారణ, ఆహారపు అలవాట్లపైవిద్యార్థులకు అవగాహనకల్పించారు, వీ టిపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు , అనంతరం విద్యా ర్థులు ప్రదర్శించిన హర్యానా రాష్ట్రప్రజల వేషధారణ, నృత్యాలు అలరిం చాయిఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నిరుపేద మహిళ వ్యాపారానికి చేయూత

***నేరేడుచర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త***

నేరేడుచర్ల లోని నాల్లం చంద్రకళ నిరుపేద మహిళజీవనోపాధికి చిరు వ్యాపారం చేసుకోవడానికి మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ, వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన ~7000 రూపాయలతో నాలుగు గిల్లల పండ్ల బండి ని అందజేశారు, ఈ కార్యక్రమంలో సోమప్ప ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ జోన్ చైర్మన్ గేల్లి లక్ష్మీ నరసింహారావు వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి మాజీ అధ్యక్షుడు ఊటుకురి నటరాజ్ ఉప్పల పుల్లయ్య చెరుకు రాము జిగిని సురేష్ నీలా శ్రీనివాస్ రాచకొండ సురేష్ గుంటూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు



# రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

***నేరేడుచర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త***

రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్న నేరడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు ఈ వెంకటరమణను మంగళవారం డిఐఓ భాను నాయక ఆధ్వర్యంలో అధ్యాపకులు అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కళాశాలలో మూడు సంవత్సరాల పాటు జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి తిరిగి రెవెన్యూ డిపార్ట్మెంట్ కి వెళ్ళిన వెంకన్నకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డి ఐ ఈ ఓ భాను నాయక్ మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావం, నిబద్ధత, నిజాయితీ, కృషి ఉన్నప్పుడు అవార్డులు రావడం సహజమన్నారు. వెంకటరమణ విద్యార్థుల అభివృద్ధికి, కళాశాల ఉన్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇరువురిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, కే ఎల్ ఎన్ రావు, శ్రీనివాసులు, వెంకన్న, నరేందర్, సునీత, అంజయ్య, గణేషు, ప్రసాదు, వెన్నెల, అపర్ణ, వీరేష్, లైబ్రేరియన్ జానకిరామ్ రెడ్డి, సిబ్బంది అన్వేశు, సుశాంత్, దుర్గయ్య, జాన్ ఆఫ్ ఖాన్, మెహబూబా బేగం, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:







క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.మోటకొండూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 69వ ఎస్ జి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి అండర్ 14,17 బాలురు, బాలికల ఖో ఖో టోర్నమెంట్,ఎంపికల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. 17 మండలాల క్రీడాకారులు బీర్ల ఐలయ్యకు ఘనసాగతం పలికారు.ముందుగా జాతీయజెండా, క్రీడల పతాకావిష్కరణ చేసి క్రీడజ్యోతిని వెలిగించి ఖోఖో క్రీడను ప్రారంభించారు.17 మండలాకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్లఐలయ్య మాట్లాడుతూ అంతరించి పోతున్న క్రీడలకు ప్రజాప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.మోటకొండూర్ మండల కేంద్రంలో జిల్లా స్థాయి ఖోఖో క్రీడలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులను ఉత్తేజపరుస్తూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పాల్గొనటానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.విద్యార్థినీ విద్యార్థులు క్రీడలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి లో ఎంపిక కావాలని అవసరమైతే బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడలకు సంబంధించిన క్రీడలసామాగ్రి, అన్ని విధాల సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్రీడాకారులను ఎంత ప్రోత్సహిస్తే అంత ప్రతిభను కనబరుస్తారని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ, మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాంరెడ్డి, ఎంపీడీవో ఇందిరా,సబ్ రిజిస్టర్ తాసిల్దార్ నాగదివ్య,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, డైరెక్టర్ తండా పాండు రంగయ్య,వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య,దశరథ రెడ్డి,కృష్ణమూర్తి,నాతి మల్లేశం,పిడిలు కొరటికంటి వెంకటరమణ గౌడ్ మోత్కూర్,కొరటికంటి వినోద్ కుమార్ గౌడ్ మల్లాపురం,సతీష్,గోపాల్,నాగరాజు, రజిత, శ్రీనివాస చార్యులు, గఫర్, శైలజ, రాణి, శ్రీకాంత్ రెడ్డి, జ్యోతి,నరసింహారావు,బాల గంగాధర్‌రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు,నాయకులు గంగపురం మల్లేష్, భాస్కరుని రఘునాధ రాజు,భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామకృష్ణ,కొరటికంటి శ్రీధర్ గౌడ్,కార్తీక్, బోయిని ఝాన్సీ,పచ్చిమట్ల మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## అంగన్వాడీ కేంద్రంని తనిఖీ చేసిన కలెక్టర్

ఆలేరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:



ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామం అంగన్వాడీ కేంద్రం ను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతురావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రిజిస్టర్‌లు పరిశీలించి కేంద్రం లో ఎంత మంది పిల్లలు,బాలింతలు,గర్భిణిలు ఉన్నారో తెలుసుకున్నారు.ప్రతిరోజూ వారు వస్తున్నారా,వారికి భోజనం, పాలు, గుడ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు.తర్వాత ఒక గర్భిణి మహిళతో ఫోన్‌లో మాట్లాడి, ఆమెకు భోజనం,పాలు సమయానికి అందుతున్నాయా,నెలకు ఒకసారి దవాఖానకు వెళ్ళి చెకప్ చేయించుకుంటున్నారా,ఆశా వర్కర్లు తరచుగా కలుస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ప్రసవ సమయానికి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్,పంచాయతి సెక్రటరీ శ్రవణ్, ఎంపీవో అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ విద్య తైక్వాండో లో గోల్డ్ మెడల్ సాధించిన మానుపాటి చరణ్

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:



యుద్ధకళల్లో తైక్వాండోది ప్రత్యేక స్థానం.ఆత్మరక్షణవిద్యల్లోనూ దీనికెంతో ప్రాధాన్యం ఉంది.అయితే చాలామంది పిల్లలు క్రికెట్, హాకీ లాంటి ఆటలంటే ఆసక్తి చూపిస్తారు.కానీ యుద్ధకళలపై మక్కువ చూపే వాళ్లను వేళ్ల మీద లెక్కపెట్టచ్చు.యాదగిరిగుట్ట కు చెందిన మనుపాటి చరణ్ అభిలాష్, గోల్డ్ మేడలిస్ట్ మూడవ వ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ క్యోరుగి, పూమ్సే సుడ్ జూనియర్, క్యాడెట్, జూనియర్, సీనియర్లో బ్రుంధవాన్ గార్డెన్ గద్వాల్ సెప్టెంబర్ పన్నెడు నుండి పదనాలుగు వరకు భువనగిరి లో కింగ్స్ తైక్వాండో అకాడమీ మాస్టర్ సాయితేజా కోచ్,ఆధ్వర్యంలో విద్యార్థులు చరణ్ అభిలాష,ప్రసిద్,అవినాషా, కౌశిక్,నిహంత ఏడేళ్ల వయసులోనే తైక్వాండోలో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తోంది చిన్నారి.ఈ క్రమంలో ప్రపంచంలోనే అతి పిన్న తైక్వాండో ఇన్స్ట్రక్టర్ గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ఖిలో చోటు దక్కించుకుంది.ఇటీవలే అందుకు సంబంధించిన వివరాలను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు తమ అధికారిక ఇన్స్టాగ్రామ్లో పంచుకున్నారు. దీంతో ఈ లిటిల్ ఇన్స్ట్రక్టర్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.ఈ నేపథ్యంలో ఐదేళ్ల వయసులో బ్లాక్ బెల్ట్..!తైక్వాండో అకాడమీఖిని నిర్వహిస్తున్నారు.వీరిద్దరూ ఇలా తల్లిదండ్రుల విజయాల్ని చూస్తూ పెరిగిన సంయుక్త కూడా మూడేళ్ల వయసులోనే తైక్వాండోపై మక్కువ పెంచుకుంది. అప్పట్నుంచే తన తండ్రి వద్దే తైక్వాండోలో శిక్షణ తీసుకుంటోంది.ఈ క్రమంలో తనగ్రేడ్ను క్రమంగా మెరుగు పరుచుకుంటూ వస్తోంది.అలా ఐదేళ్ల వయసులో వైట్ బెల్ట్ నుంచి బ్లాక్ బెల్ట్ పొందింది.ఇందుకోసం ఈ చిన్నారి 3.1 నిమిషాల్లోనే 5 కిలోమీటర్లు పరిగెత్తేది.అలాగే కఠినమైన వ్యాయామ రొటీన్కు కట్టుబడి ఉండడంతో పాటు తైక్వాండో సిలబస్ కూడా పూర్తిచేసింది. అయితే తల్లిదండ్రులే అకాడమీని నిర్వహిస్తున్నా.సంయుక్త ఏమాత్రం అశ్రద్ధ చేయలేదు.ఈ యుద్ధ విద్యలో రాణిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

# రాజాపేటలో ప్రభుత్వవిప్ చే అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు

రాజాపేట,సెప్టెంబర్16, ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సింగారం, కుర్రారం లలో వాటర్ ప్లంట్ ప్రారంభం,నేమిల గ్రామం సీసీ రోడ్డు ప్రారంభోత్సవం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ శంకుస్థాపన, దూదివేంకటపురం గ్రామంలో గౌడ సంఘం ప్రారంభోత్సవం, జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో ప్రహరిగోడ శంకుస్థాపన,అదనపు గదులు ప్రారంభోత్సవం,రఘునాథపురం గ్రామం అంగన్ వాడి భవనం ప్రారంభోత్సవం, బసంతపురం గ్రామం యాస్.సి.స్లాబ్ ప్లాన్ సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, నర్సాపురం, బేగంపేట గ్రామంలలో సీసీరోడ్ ప్రారంభోత్సవం ,చల్లురు గ్రామం అంగన్‌వాడి భవనం శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.ఆయా గ్రామాల ప్రజలు అపూర్వ స్వాగతం పలికి బీర్ల ఐలయ్య ను సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

# ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

తుర్కపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఇంచార్జ్ ఉపాధ్యాయుడు భాశెట్టి విష్ణు ఆధ్వర్యంలో పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో విపరీతంగా కాలుష్యం పెరగడం వల్ల ఓజోన్ పొర పల్చబడుతుందని,దాని కారణంగా అతినీలలోహిత కిరణాలు భూమిపైకి వచ్చి చర్మ క్యాన్సర్లు రావడం,పంటలు సరిగ్గా పండకపోవడం వంటివి జరుగుతున్నాయని అన్నారు.దీనిని అరికట్టడం కోసం అందరు విధిగా సాధ్యమైనంతవరకు ప్రజారవాణాను వినియోగించుకోవాలని కోరారు. ఏసీల వాడకాన్ని,రిఫ్రిజిరేటర్ల వాడకాన్ని తగ్గించడం మంచిదని,ఒకవేళ వాటిని వాడినట్లయితే ఫైవ్ స్టార్ రేటింగ్ ఉన్నటువంటి వస్తువులను ఉపయోగించాలన్నారు.ప్రతి ఒక్కరు విధిగా కేంద్ర ప్రభుత్వం సూచించినట్లుగా అమ్మ పేరుతో ఒక మొక్కనాటి దాన్ని సంరక్షించినట్లయితే కొంతవరకు మనం కాలుష్యాన్ని అరికట్టగలమని,తద్వారా భవిష్యత్తు తరాలకు మంచివాతావరణాన్ని అందించగలమని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు దేసా శ్రీనివాసాచారి,పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్,దూదిపాల జ్యోతి,ముసుకుల సుజాత,శ్రీరామ్‌బట్ల మాధురి, బీరవెల్లి హరిత,బండి మధుకర్,రాజమైన అంబాజీ,ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, భూక్య గోవింద్, సిఆర్‌పి పెద్దాకుల భాస్కర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అద్భుతంగా... సాంప్రదాయ శాస్త్రోక్తంగా గోకులాష్టమి వేడుకలు

రాజాపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:

రాజపేట మండల కేంద్రంలోని సకల దేవతానిలయమైన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అద్భుతంగా సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్, చిట్టీల సభ్యుల దాతృత్వంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి రాత్రి వరకు విశేష ప్రత్యేక కార్యక్రమాలను భక్తజనుల స్వామివారి నామస్మరణతో నిర్వహించారు . ఉదయం శ్రీ స్వామివారు మూలవిరాట్ కు పంచామృత అభిషేకాలు, అలంకరణ,విశేష నైవేద్య నివేదన కార్యక్రమాలు జరిగాయి. మంగళ హారతి, మంత్రపుష్పం, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ, కార్యక్రమాలు నిర్వహించగా సాయంత్రం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు గోపగోపికల వేషాధారణతో ప్రత్యేక నృత్య కార్యక్రమాలను నిర్వహించారు. మాంటిసోరి స్కూల్ విద్యార్థుల అధిక సంఖ్యలో గోప గోపికల వేషధారణ తోపాటు ప్రత్యేకంగా శ్రీకృష్ణునికి సంబంధించిన భక్తి పాటలను పాడారు. పాల్గొన్న గోప గోపిక అందరికీ ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నాళ్ళ శేఖర్ పద్మా దంపతులు ప్రత్యేకంగా బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహించి అభినందించారు చివరగా భజన కార్యక్రమం నిర్వహించి శ్రీకృష్ణుడికి సంబంధించిన భక్తి పాటలను ఆలపించారు. డోలోత్సవము, పవళింపు సేవ మహాదాశీర్వచనము, కార్యక్రమాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ముగిసాయి కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు ప్రత్యేక పూలమాలలతో అలంకరించారు. బహుమతుల దాత నాళ్ల శేఖర్ ను సత్కరించి ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.



## యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతన్న

*తుంగతుర్తి. సెప్టెంబర్ 16. ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టించి పంటలు పండించి ప్రజలకు అన్నం అందించే రైతన్నలు నేడు సద్దులు కట్టుకొని ఎరువుల కోసం దుకాణాల ముందు పడిగాపులు కాస్తూ కనీసం అన్నం తినడానికి కూడా సమయం లేని పరిస్థితుల పట్ల రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తుంది. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం సొసైటీ ఎరువుల దుకాణంలోకి 440 బస్తాల యూరియా రావడం జరిగింది. యూరియా కోసం సోమవారం నుండి సొసైటీ వద్దనే అన్నం తెచ్చుకుని అక్కడనే తిని రాత్రి సైతం ఆరు బయట నిద్రించి తెల్లవారి ఎరువుల కోసం క్యూ లైన్ లో నిలబడిన రైతులకు నిరాశ ఎదురవుతుంది. తెల్లవారేసరికి సుమారు 2000 మంది రైతులు సొసైటీ ఎరువుల దుకాణం ముందు బారులు తీరడంతో గత రాత్రి నుండి పడిగాపులు కాసిన రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. రైతులు పెద్ద ఎత్తున రావడంతో నాగారం తుంగతుర్తి రోడ్డు పై వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ముందుగా కొంతమందికి టోకెన్లు ఇవ్వడంతో టోకెన్లు ఇచ్చేవైపు ఒక్కసారిగా రైతులు దూసుకెళ్లారు. దీనిని గమనించిన అధికారులు టోకెన్ల ప్రక్రియను



ఆపేశారు. క్యూ లైన్ లోకి మళ్ళీ రైతులు వెళ్లడం ముందున్న రైతులు వెనుకకు వెనుకున్న రైతులు ముందుకు తారుమారు కావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. రైతులను అదుపులో ఉంచడానికి పోలీసులు నానా ఇబ్బందులు పడ్డారు. తుంగతుర్తి మండలం లో సుమారు 20 కి పైగా ఎరువుల దుకాణాలు ఉండగా యూరియా మాత్రం ఏదో ఒక్క దుకాణానికి వస్తే ఎలా సరిపోతుందని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకొని చాలినంత యూరియా ఎక్కువ దుకాణాలకు సరఫరా అయ్యేలా చూడాలని అప్పుడే రైతులు సులభంగా యూరియా తీసుకోగలుగుతారని యావత్ రైతాంగం కోరుతుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే పంట దిగుబడితి తగ్గి రైతులు అప్పుల పాలు కావాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. మరి ప్రభుత్వం రైతుల ఆవేదన ఏ మేరకు తీరుస్తుందో వేచి చూడాల్సిందే.

## ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ స్టిక్కర్

*సూర్యాపేట,సెప్టెంబర్16, ప్రభాతవార్త:*




పట్టణ ట్రాఫిక్ పోలీసులు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సు ప్రజల రక్షణ మహిళల, విద్యార్థినిల రక్షణ, ప్రయాణ సమయంలో మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆటోలకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ సర్టిఫైడ్ కాపీని అందించడం జరుగుతుందని, దీనిని ఆటోలో అట్టింపెట్టెలా చర్యలు తీసుకుంటున్నాం అని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఆటోవాలా వేసూలుబాటులో భాగంగా 400 మంది డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించడం జరిగినది అన్నారు. మంగళవారం ,జిల్లా కేంద్రంలో రవి మహల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం లో భాగంగా ఆటో కు క్యూఆర్ కోడ్ ఇవ్వడం, అలాగే డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై ఆటో లకు, డ్రైవర్లకు క్యూఆర్ కోడ్ లు, ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేసి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్య ్యమని దీనిలో భాగంగానే అత్యంత రక్షణ వలయమైన మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ ను అందించామని దీని ద్వారా ఎవరైనా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు అనుకోని ఇబ్బందులకు గురైనట్లయితే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ యొక్క స్థితిగతులను, ఎక్కడ ఉన్నారు అనే సమాచారాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పోలీసు వారికి తెలియజేసే అవకాశం ఉందని దీని ద్వారా మీరు మరింత భద్రంగా ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్పీ గారు కోరారు.ఆటో డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం టౌన్ ఇన్స్పెక్టర్వెంకటయ్య,ఆధ్వర్యంలో,ఏర్పాటుచేసినఈకార్యక్రమం,చాలాఉపయో గవంత మైనదనివీరిని,అభినందిస్తున్నాననిఎస్పీ ,సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ డీఎస్పి ప్రసన్నకుమార్, ఇన్చార్జి ఆర్టీవో రాజేందర్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మై ఆటో ఇస్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, ఎస్సై సాయిరాం పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ భరోసా

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ బస్సుల యాజమాన్యం డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి భరోసా కల్పిస్తున్నట్లు ఆపరేషన్ మేనేజర్ వెంకట సురేష్ తెలిపారు. డ్రైవర్లు కోరిన ఐడి కార్డులు, హెల్త్ కార్డులు, పిఎఫ్, బస్సు పాస్, అపాయింట్మెంట్ లెటర్లు, శాలరీ పేమెంట్ డేట్ వంటి సౌకర్యాలను అక్టోబర్ 30లోగా అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.కొంతమంది జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ యాజమాన్యంపై కావాలని అవాస్తవా, ఆరోపణలు చేస్తూ యాజమాన్యంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.ఇది వాస్తవం కాదు జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ ఎల్లప్పుడూ డ్రైవర్లకు అండగా ఉంటదని ఇలాంటివి నమ్మకూడదని



అన్నారుడ్రైవర్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా యాజమాన్యం వెంటనే స్పందించి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు డ్రైవర్లే మా బలమైన ఆధారం, వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చూసుకోవడం మా బాధ్యత అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్ సోదరులు పాల్గొని, ఏవైతే ఆరోపణలు ఉన్నాయో ఆ ఆరోపణలు తప్పని మీడియాకు తెలియజేశారుడ్రైవర్స్ రిక్రూమెంట్ అధికారి రామారావు,పార్కింగ్ ఇన్చార్జ్ అడ్మిన్ సైమన్, పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఉద్యోగుల జేఏసీ నాయకులు అన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రి వద్ద వారు మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు మొదలగు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు అన్నారు. గత ఐదు నెలల నుంచి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న 126 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రావడం లేదని, కాబట్టి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గత ఐదు నెలల నుండి వేతనాలు రాకపోవడం వల్ల ఇంటి కిరాయి కట్టలేక, పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టలేక, కిరాణా సరుకులు కొనలేక అవస్థలు పడుతున్నామని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీని నియమించాలని,తమ సమస్యలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను పలుమాలు కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందని కాబట్టి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన వేతనాలు విడుదల చేయాలని వారు తెలిపారు. జేఏసీ నాయకులు అశోక్ కుమార్ ను ఈరోజు ఉదయం అరెస్ట్ చేశారని వెంటనే విడుదల చేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామారావు,నర్సిరెడ్డి, నాగయ్య, సాగర్, విజయ్, సాయి, రమాకాంత్, క్రాంతి, సతీష్, అనిల్, నవీన్, సందీప్, జానకి రాములు, భరత్, వీరేష్ ,మధుపాల్గొన్నారు






## సైబర్ నేరాల పై అవగాహనా సదస్సు

*తిరుమలగిరి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలో లో గల పెన్షనర్ భవనము లో ఎంఎస్ఎంఈ మరియు గూగుల్, ఏషియా ఫౌండేషన్ వారి సహకారంతో స్థానిక పెన్షన్ల భవనము లో కిరాణం అసోసియేషన్ వారికి అవగహన సదస్సు లో ఎస్సై సి హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు చేసే మోసల కు బలి కాకుండా వుండాలని ఆర్థిక లావాదేవీల పట్ల జాగ్రత్త లు తీసుకోవాలని, నకిలీ మేసేజ్ లు , ఫ్రాంక్ కాల్స్ , అపరిచిత వక్తుల తో దూరంగా వుండాలని అన్నారు. కార్యక్రమంలో యెఫ్ మ్ సీ రాష్ట్ర కో ఆర్డినేటర్ మూజిబ్, ట్రైనర్ రాము, కొండారెడ్డి, పోరెళ్ల విప్లవ కుమార్, పోరేళ్ల లక్ష్మయ్య కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు గుండా భాస్కర్, బుద్ధ రామకృష్ణ సోమ లక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

*నాగారం సెప్టెంబర్ 16 ప్రభాత వార్త.*



పోరాటయోధుల స్ఫూర్తితో మనువాదా నికి వ్యతిరేకంగా పోరాడుదాం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు మంగళవారం మండల డి కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతన్న ఉద్యమానికి పోరాటం చేసిన ఈటూరు గ్రామానికి చెందిన గంట రాఘవరెడ్డి దంపతులకు సన్మానం చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపి నాటి చరిత్రను వక్రీకరిస్తుందని ప్రజలు మేధావులు పోరాటాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో చాకలి ఐలమ్మ పుచ్చలపల్లి సుందరయ్య లను పూర్తిగా తీసుకొని బిజెపి మతోన్మాద పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు అనంతరం ఉద్యమంలో పనిచేసిన దంపతులకు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి కడియం కుమార్ గుడిపూడి వెంకటేశ్వర్లు దేవరకొండ వెంకన్న బండ్ల అంజయ్య మల్లికార్జున్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లిలో అంగన్వాడీలకు “పోషణ్ బి పడాయి బి “కార్యక్రమం పై శిక్షణ

*జాజిరెడ్డిగూడెంసెప్టెంబర్16:(ప్రభాతవార్త )*

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడీలకు పోషణ్ బి పడాయి బి పై శిక్షణ కార్యక్రమం సి డి పి ఓ శ్రీజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు చదువుతో పాటు పోషకాలు అవసరం పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపరవైజర్లు అనిత,ప్రమీల వివిధ అంగన్వాడీ కేంద్రాల టీచర్స్ పాల్గొన్నారు

# రోడ్లు ఆక్రమిస్తూ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

ఏ భాస్కరరావు జిల్లా అదనపు కలెక్టర్

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త :*



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లని ఆక్రమిస్తూ వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చిరు వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ గంగాధర్ రావు, రాచకొండ డిసిపి, ఏసిపి, ట్రాఫిక్ అధికారి హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగాధర్ రావు మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడలిలో డబ్బాలు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రెండు రోజుల సమయంలో రోడ్ల ఆక్రమణదారులు స్వచ్ఛందంగా విరమించుకోవాలని లేదంటే మున్సిపల్ చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, అధికారులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# శివమహాదేవ దేవాలయం నూతన ట్రస్టు ప్రమాణ స్వీకారం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలోని శ్రీశ్రీశ్రీ శివమహా దేవాలయం నూతన ట్రస్టు కమిటీ ప్రమాణ స్వీకారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్‌గా బండమీది ఎల్లయ్య, ధర్మకర్తలు బోసి అన్నపూర్ణ, బాతరాజు యాదయ్య, మందోరి నరేష్, చెరుకు సాయిబాబా, ఎక్స్ అఫిషియో సభ్యులు దొంతరబోని నరసింహాలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నిఖిల్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం నర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బండమీది మల్లేశం, ఊడరి నర్సింహా, ఎర్రగోని లింగస్వామి, కళ్లెం దయాకర్‌రెడ్డి, టి.శ్రీకాంత్, బండమీది వెంకటేష్, ఎర్రగోని లింగస్వామి, మందోరి సురేష్, ఊడరి నర్సింహా, ఊడరి బుచ్చయ్య, పర్నె ధర్మారెడ్డి, ఎర్రగోని నవీన్, వలందాస్ సతీష్, తీగల రాజు, బండారి ప్రవీణ్, దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి తదితరులున్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశ్యాల్లో చేర్చాలి

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త*

నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డిలు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా నారాయణపురంలోని బొమ్మగాని ధర్మభిక్షం, దొడ్డి కొమురయ్యల విగ్రహాలకు, ఎర్ర ఆశాలు స్మారక స్తూపాల వద్ద పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులన్నారు. నిజాం రాజును తెలంగాణ ప్రాంతం నుంచి తరమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్రాలను అందించిన చరిత్రను బిజెపి నేడు వక్రీకరించి ముస్లిం, హిందువులకు మధ్య గొడవలు సృష్టిస్తుందన్నారు. రాచకొండ ప్రాంతంలో గుత్తా సీతారాంరెడ్డిని కృష్ణమూర్తులను కాల్చి చంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గాలయ్య, భాస్కర్, దేశిడి నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.




# ట్రిపుల్‌ఆర్‌కు వ్యతిరేకంగా రైతుల దర్నా

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త*

ట్రిపుల్‌ఆర్ దక్షిణ భాగంలో భాగంగా సంస్థాన్‌నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామం మీదుగా వెళ్తున్న సందర్భంగా ఈ ప్రాంత రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకున్నారు. మంగళవారం చౌటుప్పల్-మునుగోడు జాతీయ రహదారిపై ట్రిపుల్‌ఆర్ బాధిత రైతులు పెద్ద ఎత్తున చేరుకుని రాస్తారోకో నిర్వహించారు. మాకు భూములే ముఖ్యమని, ట్రిపుల్‌ఆర్ వద్దన్నారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, తాత, ముత్తాల కాలం నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ విలువైన భూములను కోల్పోయి నేడు రోడ్డుపాలు కావాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వెంటనే ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నర్సిరెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, పల్లె పుష్పారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారిలతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా వంగూరి గోవింద్



భువనగిరి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త గోపాలమిత్ర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా గుండాల మండలం తుర్కలశాపురం గ్రామానికి చెందిన వంగూరి గోవింద్ మంగళవారం జరిగిన జిల్లా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంగూరి గోవింద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గోపాలమిత్రల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పోలిపాక రాములు గౌరవాధ్యక్షులుగా, కదిరేని స్వామి ఉపాధ్యక్షులుగా, మెండే సతీష్ ప్రధాన కార్యదర్శిగా, బండి కొమురయ్య కోశాధికారిగా, దర్శన్ మధు సహాయ కార్యదర్శిగా, బాల నరసింహ ప్రచార కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణ, సురేందర్, బాలరాజు, శ్రీను, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విమోచన దినోత్సవం శుభాకాంక్షలు

*తిరుమలగిరి సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ తరఫున తెలంగాణ ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాల నుంచి తెలంగాణ విముక్తి పొంది స్వేచ్ఛా గగనంలో అడుగుపెట్టింది. ఈ రోజు తెలంగాణ చరిత్రలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, న్యాయం కోసం పోరాడిన వీరుల త్యాగానికి నిదర్శనం అని అన్నారు.బీజేపీ ఎల్లప్పుడూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. కేవలం తెలంగాణకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజాస్వాతంత్ర్యానికి ప్రతీకగా నిలుస్తుంది అని అన్నారు.ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా, తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేలా బిజెపి కృషి చేస్తుంది. ఆయన అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, నిజమైన స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయడం మా పార్టీ లక్ష్యమని అన్నారు.

# మహిళ పై దాడి చేసిన, ముగ్గురు వ్యక్తులు అరెస్టు

*సూర్యాపేట, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త:*

మహిళపై దాడి చేసిన, ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, రిమాండ్ తరలించినట్లు, చివ్వెంల ఎస్సై వి మహేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తేదీ 10.09.2025 రోజున ఎంజి నగర్ తండా లో రత్నావత్ జానమ్మ అనే మహిళపై భూ తగాదాలు మనసులో పెట్టుకొని, దాడి చేయగా అట్టి ఫిర్యాదు మేరకు , కేసు నమోదు చేయటం జరిగినది. అని అట్టి కేసు విషయంలో మంగళవారం నాడు దాడి చేసిన వ్యక్తులలో ముగ్గురి ని .రత్నావత్ మహేష్ , రత్నావత్ రవి ,రత్నావత్ శ్రీను ల ను, అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరిచి, జుడీషియల్ రిమాండ్ కి పంపించటం జరిగినది అని తెలిపారు.

# చౌటుప్పల్



# జిల్లా టీఎల్ఎం మేళ ప్రథమ బహుమతి గెలుపొందిన నాగమణి

*భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త:*



జిల్లాస్థాయి టీఎల్ఎం మేళ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పిల్లాయిపల్లి ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన ఆంగ్లం ఉపాధ్యాయురాలు నాగమణి ప్రథమ బహుమతి రావడం జరిగింది, మొదటి స్థానం సాధించిన సందర్భంగా వారిని జిల్లా, మండల ఎస్ జి టి యు సంఘం అభినందనలు తెలియజేశారు.

# రెండు రోజుల పాటు ఫ్లెక్సీ వ్యాపారుల బంద్




*చౌటుప్పల్, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ఫ్లెక్సీ రంగంపై జిఎస్‌టిని విపరీతంగా పెంచడంను వ్యతిరేకిస్తూ చౌటుప్పల్ ఫ్లెక్సీ అసోసియేషన్ ఓనర్స్ రెండు రోజుల పాటు స్వచ్ఛంద బంద్ పాటించడం జరుగుతుందని, బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఫ్లెక్సీ మెటీరియల్స్, కలర్స్, ముడి సరుకులపై జిఎస్‌టి విధింపుతో పెను భారం పడుతుందన్నారు. దీనికి తోడు విద్యుత్ చార్జీలు తోడు కావడంతో పరిశ్రమ తీవ్ర అయోమయంలో కొట్టుమిట్టాడుతుందన్నారు. రాష్ట్ర అసోసియేషన్ ఆదేశాల మేరకు ఈ నెల 17 నుంచి రెండు రోజుల పాటు బంద్ పాటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు సముద్రాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బత్తిని రఘు, గౌరవ సలహాదారులు గోశిక రాజేందర్, బత్తిని మహేష్, సుర్వి శంకర్, సూరెపల్లి సుధాకర్ తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన పబ్బు శివ ఇటీవల మృతి చెందాడు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్ మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.20 వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, తూర్పునూరి రవి, చెరుకు రాజు, ఊడుగు నర్సింహా, నరేష్ తదితరులున్నారు.

# కోర్టు ధిక్కనకు గురైన వ్యక్తి అరెస్టు

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త*

కోర్టు వాయిదాలను తిరస్కరించి కోర్టుకు హాజరు కాకపోవడంతో సర్వేల్ గ్రామానికి చెందిన బోయ సత్తయ్యను చౌటుప్పల్ కోర్టు జడ్జీ వైష్ణవి మహంతి రిమాండ్ విధిస్తూ నల్లగొండ కోర్టుకు పంపించినదని ఎస్ఐ జగన్ తెలిపారు. మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన బోయ సత్తయ్య గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తూ పట్టుబడిన కేసులో పోలీసులు పోలీసులు కోర్టుకు హాజరు పర్చారు. కోర్టు వాయిదాల ప్రకారం కోర్టుకు హాజరు కాకపోవడంతో కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేయగా, మంగళవారం అరెస్టు చేసి కోర్టుకు తరలించగా నల్లగొండ జైలుకు పంపినట్లు ఆయన తెలిపారు.

## రైతాంగానికి సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలి

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*



రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని, బ్లాక్ మార్కెట్లో యూరియా దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సీపీఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ జూన్ లో రావలసినటువంటి యూరియాను ఈరోజు వరకు కూడా కేంద్ర ప్రభుత్వం పంపించకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ అర్థమవుతుందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వంపై యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి ఒత్తిడి తేవడం లేదని, దీనిని బట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై రైతాంగ సమస్యలను నిరక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడక మొదట్లో రైతులు ఇబ్బంది పడ్డారు. ఆ తర్వాత అధిక వర్షాలతోటి రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రైతాంగం పై కేంద్ర ప్రభుత్వ సవతి తల్లి వైఖరి, రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్య వైఖరి రైతాంగానికి శాపంగా మారిందని ఆయన ఆవేదన చెందారు. . ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పిఒడబ్ల్యు) జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పేర్ల నాగయ్య, వాసపల్లయ్య, ఎల్లయ్య, సయ్యద్ హుస్సేన గోగుల వీరబాబు, చంద్రకళ, జయమ్మ, రేష్మ, పావని, లక్ష్మి త్రి, అంజయ్య, మోహన్, కల్పన, రేణుక, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ పోర్ట్ కార్మికుల మహాసభలను విజయవంతం చేయండి

*.నూతనకల్.. సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

ట్రాన్స్ పోర్ట్ రంగంలో పనిచేస్తున్న ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం వలన ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటియు అనుబంధం )జిల్లా కార్యదర్శి యం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభలు ఈ నెల 19 జరగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను కార్మికులకు పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో రవాణా కార్మికులు వస్తువులను రవాణా చేయడంలో, ప్రజలను గ్రామాలనుండి మండల, పట్టణా లకు చెరవేయటంలో ఆటో రంగ కార్మికులు కీలకంగా వ్యవహరిస్తున్నారు ఎన్నికలకు ముందు ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 ఇస్తానన్న



హామీలు కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదు. డీజిల్ పెట్రోల్ రేట్లు పెరిగాయి ఇన్సూరెన్స్ ప్రీమియం చార్జీలు పెరిగాయి కానీ ఆటో కార్మికుల ఆదాయాలు పడిపోయాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్ తెచ్చి కార్మికులపై జరిమానాలు, శిక్షలు పెంచితే రోడ్డు ప్రమాదాలు అరికట్టలేరని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పంతం వెంకన్న, స్థానిక ఆటో యూనియన్ నాయకులు ఎ. యల్లయ్య, బి. నాగయ్య, యం. సైదులు, గణేష్, వీరయ్య నాయక్, గుగులోతు తులస్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదును పరిశీలిస్తున్న ఎంఈఓ

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 16ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలోని, వసతులు, విద్యార్థులకు అందుతున్న భోజన సదుపాయలు, విద్యార్థుల హాజరు నమోదు, తరగతి గదుల పరిశుభ్రత, వంటి పలు అంశాలపై, మంగళవారం పాములపాడు ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల హాజరు నమోదు తదితర అంశాలపై ఉపాధ్యాయులను వివరాలడిగి, రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ సీ ఎచ్ వెంకటమ్మ. వారి వెంట పాఠశాల ఉపాధ్యాయులు సీఆర్పి లు ఉన్నారు

## ఘనంగా వార్షికోత్సవ పూజలు

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



పట్టణం లోని బాపూజీ నగర్ శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం 41 వ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మాజీ కౌన్సిలర్లు పాతూరి ప్రసాద్, కొమ్మన నాగలక్ష్మి త్రి, కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ ల ఆధ్వర్యంలో మండల పూజ స్వామి వారి కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మన్యం శ్రీనివాసరావు, మందాడి కన్నా రెడ్డి, పిన్నపురెడ్డి రామిరెడ్డి , ఉయ్యాల కృష్ణయ్య, మంగళంపల్లి నరసింహారెడ్డి, పాతూరి వెంకటేశ్వరరావు, గాడిపర్తి ఏడుకొండలు, చెన్నుపాటి వీరయ్య, గుండాల అంజి యాదవ్, తౌణుకూరి వాసు, ఎర్ర కృష్ణ , వెలిశెట్టి సుబ్బారావు, మాధవరం వల్లభరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పవన నిర్మాణమునకు 24 లక్షలు మంజూరు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన మేళ్లచెరువు 3 అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాజా ఆస్కర్ అలీ మాట్లాడుతూ మూడు అంగుళాలు కేంద్రానికి 12 లక్షలు నల్ల బండ గూడెంలో అంగన్వాడి కేంద్రానికి మొత్తం మీదుగా 20 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు ఈ సందర్భంగా మంజూరు చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జగదీష్ పంచాయతీరాజ్ ఏఈ గోపి మహమ్మద్ అబ్దుల్ శ్రీ మాజీ ఎంపీడీవో పద్మా గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణము

*మేళ్లచెరువు ప్రభాత వార్త*

శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ గోవింద సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీలోని పెంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తీయనగర్లో నుంచి ఉన్న కోదండ రామస్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ చాలీసా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శక్తి రాజకుమార్ సుదర్శనం ప్రసాదాచార్యులు మోహనకృష్ణ చక్రవర్తులు ప్రసాద్ ఆచార్యులు వాసుదేవ శేషు శరణం వెంకట్ నారాయణ శివాచార్యులు పవన్ కుమార్ చర్యులు భక్తులు అదే సంఖ్యలో పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తేవాలి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన విద్యాశాఖ గురుపూజోత్సవ ఉపాధ్యాయుల అవార్డులో సన్మాన సభలో మండల విద్యాధికారి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులతో శ్రద్ధగా పనిచేసి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యావృద్ధికి కృషి చేయాలని కోరారు ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపికైన శాంతి బాలాజీ రెడ్డి మల్లేశ్వరి సఫియ బేగం శ్రీనివాస్ జయంత్ సురేంద్రబాబులను సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ త్రి నరసింహారెడ్డి అనిల్ కుమార్ , ఫాతిమా బేగం, నారపరెడ్డి ఆంజనేయులు , హనుమంతరావు, సత్య ప్రసాద్, హరిత తో పాటు అన్ని గ్రామాలకు చెందిన పెద్దలు పాల్గొన్నారు

## కబడ్డీ అసోసియేషన్ చైర్మన్గా శంకర్ రెడ్డి

*మేళ్లచెరువు ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మేళ్లచెరువు గ్రామంలో జరిగిన కబడ్డీ క్రీడాకారుల సమావేశంలో అల్లం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలను అభివృద్ధి చేసేందుకు జిల్లా వైస్ చైర్మన్ గా శంకర్ రెడ్డి ని నీ ముఖం శిరీష అని ప్రకటించారు ఈ కార్యక్రమంలో మామ నరసింహారావు రామచంద్రరావు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శివలింగంపై సూర్యకిరణాలు

*మేళ్లచెరువు ప్రభాతవార్త*

శ్రేష్ట కామేశ్వరి సమేత శివలింగంపై సూర్యకిరణాలు ప్రసవించాయి ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శివలింగంపై సూర్యకిరణాలు రావటం శుభసూచకం అన్నారు



## రావి పహాడ్ గ్రామ అమరవీరుల త్యాగాలు మరువరాదు

*.మోతె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త.*

. తెలంగాణ సాయుధ పోరాటంలో రావి పహాడ్ గ్రామానికి చెందిన అమరవీరులు చూపిన త్యాగాలు, వీరత్వం ఎన్నటికీ మరువరానివని డివైఎఫ్ఐ మోతె మండల ప్రధాన కార్యదర్శి ఎలుగు మధు తెలిపారు. ఆనాటి నైజాం రజాకార్లు ప్రజలను పీల్చుకు తింటున్న సమయంలో, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి దళం మార్గదర్శకత్వంలో గ్రామ వీరులు ముందడుగు వేసి పోరాటం చేశారని ఆయన గుర్తుచేశారు. షేక్ అబాసాలి, దేవరం లక్ష్మమ్మ, దేవరం వెంకటమ్మ, కోట లక్ష్మమ్మ వంటి అమరవీరులు ప్రాణాలర్పించి రజాకార్లను తరిమికొట్టి గ్రామాలను స్వాధీనం చేసుకున్నారని, కోటపహాడ్ క్యాంపుపై దాడి చేసి రజాకార్లను తరిమికొట్టిన సంఘటనలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. సెప్టెంబర్ 17 వారోత్సవాల్లో ఇలాంటి త్యాగవీరులను స్మరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కానీ బీజేపీ పార్టీ ఈ పోరాటాన్ని మత విద్వేషాలుగా వక్రీకరిస్తోందని ఆయన విమర్శించారు.

## విద్యార్థులను ఆకట్టు కునేలా బోధనలు సాగించాలి

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*




అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేందుకు విద్యార్థులను ఆకట్టు కునేలా టీచర్లు ప్రాథమిక బోధనలు సాగించాలని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పోషన్ భీ పడాయి భీ కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. 3 నుండి 6 సంవత్సరాల ప్రీ స్కూల్ పిల్లల మానసిక స్థితి గుర్తించి వారికి సులువైన రీతిలో బోధించే పూర్వ, ప్రాథమిక విద్య విధానాల గురించి అంగన్వాడీ టీచర్స్ కి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు నజీమా బేగం. రాధిక, వాణి, లీలా కుమారి, నాగమణి, పద్మ, కవిత అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకిర్యాల, పడమటి లో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరాలు

*బీబీనగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

:మండలంలోని వెంకిర్యాల, పడమటి సోమారం గ్రామాలలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం నిర్వహించిన ప్రత్యేక శిబిర కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. శిబిరం ముగింపు కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మనకు విలువలు ఇచ్చారు, గురువులు జ్ఞానం ఇచ్చారు, పల్లెలు మనకు ఆత్మగౌరవం ఇచ్చాయి. వీటిని ఎప్పటికీ మర్చిపోకుండా మంచి పౌరులుగా ఎదగాలి అని వాలంటీర్లకు బోధించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సేవాస్ఫూర్తి ఎంతో గొప్పదని, ఈ సేవా భావాన్ని జీవితాంతం కొనసాగించాలనే అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాలలో కూడా ముందంజలో నిలిచి దేశానికి మంచి పేరు తీసుకురావాలని అని ఆకాంక్షి ంచారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్



డాక్టర్ ఐ. రామాదేవి మాట్లాడుతూ మనవసేవే మాధవసేవ. ఇలాంటి సేవా కార్యక్రమాలను ఎన్.ఎస్.ఎస్ ద్వారా చేయడం అభినందనీయం అని వాలంటీర్లను ప్రశంసించారు. ఆ తరువాత ముఖ్య అతిథి కి, ప్రిన్సిపాల్ కి సన్మానం నిర్వహించారు. అదేకాకుండా, ఈ ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ శిబిరానికి అనుమతి ఇచ్చి నిధులు మంజూరు చేసిన ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ కి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, ఈ ఏడు రోజుల కార్యక్రమానికి అన్ని విధాలా సహకారం అందించిన ప్రిన్సిపాల్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి ఈ సందర్భం గా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. కె. శ్రావంతి, డా. ఎన్. పావని ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రధమైనది

**విద్యార్థులు ఉత్తమ స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలి**

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



:యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన టి.ఎల్.ఎమ్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను జిల్లా అదనపు కలెక్టర్ ఏ భాస్కర రావు, తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ట్రెజరర్ ఎం ఉపేందర్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ మేళాలో జిల్లాలోని అన్ని మండలాల ప్రాథమిక పాఠశాలల నుండి వచ్చిన టిఎల్ఎం లు 150 ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పనికిరాదు అనుకునే ప్రతి వస్తువును కూడా టిఎల్ ఎం గా మలుచుకొని విద్యార్థులకు చక్కగా బోధించవచ్చు అని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ టిఎల్ఎం ను ఉపయోగిస్తూనే మోరల్ వాల్యూస్ ను బోధించాలని, విద్యార్థులు క్రమశిక్షణ కోల్పోకుండా చూడాలని





అన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ పని ఒత్తిడిని ఎదుర్కొంటూనే ఇంత మంచి టి ఎల్ ఎం ను తయారు చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని అన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి టిఎల్ఎం ఉపయోగించాలని ఉపాధ్యాయుల సొంత పిల్లలు ఎలాగైతే ఐఐటీలలో యూఎస్ఏ లో చదువుతున్నారో అలాగే మీ బడి పిల్లలను కూడా ఆ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఎలాగైతే పూర్తిగా నిండినట్లు ప్రభుత్వ పాఠశాలలో కూడా పూర్తిగా విద్యార్థులు నిండిపోవాలన్నారు. టిఎల్ఎం మేలా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు గారు హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయులను అభినందించారు. చదువె తరాల అంతరాలను మారుస్తుందని, పేదరికాన్ని రూపుమాపుతుందని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలని కోరారు. అనంతరం స్టేట్ లెవల్ కు సెలెక్ట్ అయిన 8 మంది ఉపాధ్యాయులను ఫస్ట్, సెకండ్ విన్నర్ మెమెంటో, ప్రశంస పత్రంతోపాటు శాలువాతో సత్కరించారు.

# తిరుమలగిరి సాగర్ మండలంలో కొత్తగా 4వేల మందికి భూపట్టాలు

**సర్వేలో 3వేల మంది అనర్హులు గుర్తింపు**

**మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి**

**రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



*ప్రభాతావార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 16:*

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 4050 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# 4వ సారి తెరుచుకున్న సాగర్ ప్రాజెక్టు 14 క్రస్ట్ గేట్లు

**ఈ సీజన్లో 4వ సారి తెరుచుకున్న గేట్లు..**

**14 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల జలాశయానికి**

**588.40 అడుగుల వద్ద జలాశయం నీటిమట్టం**

*నాగార్జునసాగర్: ప్రభాతవార్త సెప్టెంబర్ 16*



ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం పెరగటంతో మంగళవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు 14 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాలలో తిరిగి విస్తారంగా వర్షాలు కురుస్తుండటం ఎగువ జలాశయాలన్ని ఇప్పటికే నిండుకుండల మారడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విసుదల చేస్తుండటంతో ఒక్క సారిగా సాగర్ జలాశయం కు వరద ప్రవాహం పెరిగింది. దీనితో మంగళవారం మధ్యాహ్నం డ్యామ్ 6 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. సాయంత్రానికి వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగటంతో మరో 8గేట్లను మొత్తం 14గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,11,048 క్యూస్సెక్కుల నీటి విడుదలను కొనసాగిస్తున్నారు ఎన్ఎస్పీ అధికారులు. ఈ సీజన్లో గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేయడం 4వ సారి కావడం విశేషం. ఎగువ శ్రీశైలం ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు మరియు కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 1,62,318 క్యూస్సెక్కుల నీటిని నాగార్జునసాగర్ జలాశయానికి విడుదలచేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.40 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 307.2834 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,048 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వద్వారా 6022 క్యూసెక్కుల నీటిని ,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 1,62,328 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లుటీయూడబ్ల్యూజే ఐజేయూ కమిటీ వినతి

*భువనగిరి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*



వర్కింగ్జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి హామీ ఇచ్చారు. భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే ఐజెయూ కమిటీ జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రతినిధులు కుంభంను కలిసి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారే అత్యధికంగా జర్నలిస్టుల వృత్తిలో ఉన్నారని వివరించారు. అక్రిడేషన్తో సంబంధం లేకుండా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికి ఇళ్లు మంజూరు చేయాలని విజ..ప్తి చేశారు. ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాలో జర్నలిస్టులకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. డివిజన్ కేంద్రం నుంచి మున్సిపాలిటీ కొనసాగుతున్న భువనగిరి జిల్లా కేంద్రంలో దశాబ్ధాలుగా పనిచేస్తున్న వారికి ఒక్కరికి కూడా ప్రభుత్వం గతంలో ఇల్లు మంజూరు చేయలేదన్నారు. అలాగే అన్ని మండలాల్లో ఉన్న జర్నలిస్టులు కొన్నేళ్లుగా ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అనిల్కుమార్రెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులకు రెండవ విడుత ఇందిరమ్మ జాబితాలో ఇళ్లను మంజూరు చేస్తానన్నారు. రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, యూనియన్ ప్రతినిధులు కందుకూరి సోమయ్య, పాశం నవీన్, పత్తిపాటి ఆనంద్, ఆరె కుమార్, ఎండీ జమాలోద్దీన్, బొడిగిదిలిప్, ముద్దం ఉదయ్రెడ్డి, మెరుగు అనిల్, ఎండీ జాకీర్, శత్రునాయక్, కనక బాలకృష్ణ, బొల్లేపల్లి కిషన్, దుబ్బ సురేష్, కూరెళ్ల శ్రీనివాస్, శంకర్, టీజేయూ అధ్యక్షుడు షానూర్ బాబతదితరులుఉన్నారు.

## కొండపైకి ఆటోల పెండింగ్ అమోంట్ పై ముగిసిన నోటీసు గడువు

**దేవస్థానం నిర్ణయంపై ఉత్కంఠంగా ఎదురుచూపు**

**8 ఆటో యూనియన్ల మధ్య కుదరని సయోధ్య**

**అయోమయంలో 297 మంది ఆటో కార్మికులు**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట కొండపైకి కొనసాగుతున్న ఆటోల పరిస్థితిపై అగమ్య గోచరం నెలకొంది. 8 ఆటో యూనియన్లు 297 ఆటోల మధ్య సమన్వయ లోపం ఏకతాటిపై నిర్ణయాలు లేకపోవడం ప్రధాన కారణాలతో దేవస్థానం కు ఆటో యూనియన్లకు కార్మికులకు మధ్య జరిగిన ఒప్పందం కు తూట్లు పడ్డాయి. శ్రీ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అందిస్తున్న ఉచిత భోజనానికి రోజుకు ఒక ఆటోకు 50 రూపాయల చొప్పున 297 ఆటోలు అన్నదానానికి చెల్లిస్తామని 8 యూనియన్లు ఒప్పందం చేసుకొని అమలులో నిర్లక్ష్యం చేస్తున్నారు. పెండింగ్ అమోంట్ చెల్లించాలని స్థానిక ఆటో యూనియన్కు యాదగిరిగుట్ట దేవస్థానం అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆలయ అభివృ ద్ధి పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొండపైకి ఆటోల రాకపోకలను నిలిపివేయగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు కండిషన్లు



పెట్టి కొండపైకి ఆటోలు నడుపుకునేలా అనుమతిచ్చింది. దేవస్థానంతో ఆటో యూనియన్ చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం.. ఆలయానికి ఆటో యూనియన్ నెలకు రూ. 4,30,500 చెల్లించాలి. జనవరి నెలలో కేవలంరూ. 3.02 లక్షలు చెల్లించిన ఆటో యూనియన్.. జనవరి నెల పెండింగ్ అమోంట్ రూ. 1,28,500 అమోంట్ తో పాటు ఫిబ్రవరి నుంచి ఆగస్ట్ నెల వరకు అమోంట్ చెల్లించలేదు. ఎనిమిది నెలలకు గానూ ఆటో యూనియన్ మొత్తం రూ. 31.42 లక్షలు దేవస్థానానికి బాకీ పడింది. దీంతో ఈ నెల 7న ఆటో యూనియన్ కు ఆలయ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందిన మూడు రోజుల్లో బాకీ పడ్డసొమ్ము చెల్లించకపోతే.. కొండపైకి ఆటోలను అనుమతించబోమని హెచ్చరించారు. ఆటో యూనియన్ కు జారీ చేసిన నోటీసులు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఆటో యూనియన్ కు ఇచ్చిన నోటీసులు సోషల్ మీడియాలో వైరల్ గా మారడం ఆలయ ఆఫీస ర్లకు తలనొప్పిగా మారిందని కొందరు ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

## చర్లగూడ (శివన్నగూడ) రిజర్వాయర్ నిర్మాణ పనుల సమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులతో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



***మర్రిగూడ,16 సెప్టెంబర్,ప్రభాతవార్త:***

మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండలం చర్లగూడ(శివన్నగూడ) రిజర్వాయర్ పనులపై సంబందిత ఇరిగేషన్‌శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్లఫోరం సభ్యులతో హైద్రాబాద్‌లోని తన నివాసంలో సమీక్ష సమావేశంను మంగళవారం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. శివన్నగూడెం రిజర్వాయర్ పనులు 80శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్‌కింద డిస్టిబ్యూషన్ నెట్‌వర్క్ పనులు మొదలు కాలేదని, వెంటనే రిజర్వాయర్‌కింద డిస్టిబ్యూషన్ నెట్‌వర్క్‌పై సర్వే చేసి డిపిఆర్ సిద్దం చేయాలని అన్నారు. శివన్నగూడెం రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్‌లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచని గత ప్రభుత్వం ఆలోచన చేయలేదని గుర్తు చేశారు. తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి నీటిపారుదల శాఖ



ఉన్నతస్థాయి అధికారులతో చర్చించి మహబూబ్ నగర్ జిల్లాలోని ఏదుల్ల రిజర్వాయర్‌నుండి శివన్నగూడ రిజర్వాయర్‌కు నీటిని తరలించేలా 1800కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు తీసుకొచ్చామన్నరు. ఏదుల్ల రిజర్వాయర్‌నుండి శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించే పాయింట్‌వద్ద ఎఫ్ఎస్ఎల్(ఫుల్ సప్లై లెవెల్)పూర్తి సరఫరా స్థాయి 437.375గా నిర్ధారించగా, అక్కడి ఇంజనీర్లు దానిని 440ఎఫ్ఎస్ఎల్‌గా ఉండాలని పట్టుబడుతున్నారని, అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో 440ఎఫ్ఎస్ఎల్‌కి ఒప్పుకునేదిలేదని, నిర్ణయించిన 437ఎఫ్ఎస్ఎల్‌నుండే నీటిని తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే తాను ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు. నియోజకవర్గంలోని నారాయణపూర్, చౌటుప్పల్ మండలం ప్రజల తాగునీటితో అవసరాలతోపాటు మల్కాపురం తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ(టిజిఐఐసి) ఏర్పాటు చేసిన పారిశ్రామిక పార్కుకూడా తాగునీటిని అందించేలా శాశ్వత పరిష్కారంకోసం ఇప్పటికే శివన్నగూడెం రిజర్వాయర్‌నుండి తాగునీరు అందించడానికి సుమారు 1200కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్దం చేశారన్నారు. ఆ పనుల పురోగతిపై చర్చించారు. వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను ఒడిసిపట్టి వాటిని చౌటుప్పల్ మండలం సాగునీటి అవసరాలకోసం వాడుకోవడానికి చిన్న మూసినుండి లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకోసం సర్వేచేసి డిపిఆర్ సిద్దం చేయాలన్నారు., చిన్నమూసివాగునుండి మూసి నదిలోకి వృధాగా వెళుతున్న వర్షపు నీరును లిఫ్ట్ చేసినట్లయితే చౌటుప్పల్ మండలంలోని కొన్ని గ్రామాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు ఎమ్మెల్యేకు తెలపడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మాల్ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, మర్రిగూడ ఈఈ రాములు, చండూరు డిఈ కాశీంలతోపాటు తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్లఫోరం సభ్యులు శ్యాంప్రసాద్‌రెడ్డి, సత్తిరెడ్డి, ఇంద్రసేనారెడ్డిలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**తుర్కపల్లి ,సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కోట నర్సమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి మాజీ జెడ్పిటిసి బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట సురేష్ ,తలారి అశోక్ ,బండారి శ్రీను, ఎడపల్లి మల్లేష్, గడ్డమీది యాదగిరి, జేరిపోతుల బాబు, ఆకుల సతీష్, కోట భాస్కర్ ,కోట ఆంజనేయులు, కోట శంకర్, కోట నరసింహ, పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి

**ఆలేరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి అన్నారు మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించాలని 17 నుండి అక్టోబర్ రెండు వరకు సేవాపక్షం కార్యాక్షాలు బిజెపి ఆధ్వర్యంలో అన్ని మండల పట్టణ కేంద్రాల్లో జాతీయజెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి, మండల ,పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ ,నంద గంగేష్, కామిటికారి కృష్ణ, సోమ నరసయ్య, వడ్డేమాన్ నరేందర్, సముద్రాల శ్రీనివాస్, బందెల సుభాష్ జాలపు సురేందర్ రెడ్డి, బడుగు జాంగిర్, సుంకరి సృజన్, ఎలగల శేషత్వ, అమరేందర్, దయ్యాల కుమారస్వామి, కంతుల శంకర్, కళ్లెం రాజు, ద్వారపు రమణ, చుక్క రాజు, అయిలీ సందీప్, పడమటి స్వామి, మైదం భాస్కర్, పూల హనుమంతు, శివ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల 17న తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. సిపిఎం నిర్వహించిన ప్రజా పోరు సర్వేలో ఎన్నో సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా నేడు సూర్యాపేటలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సభకు పార్టీ మాజీ పొలిటి బ్యూరో సభ్యురాలు బృందా కారత్ హాజరవుతున్నట్లు తెలిపారు.

## వసతి గృహంలో వైద్య శిబిరం

**నడిగూడెం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని బిసి బాలికల వసతి గృహంలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వసతి గృహంలోని విద్యార్థినిలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఒకరికి జ్వరం ఉండగా చికిత్స చేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. జ్వరం వస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు. నిర్లక్ష్యం చేయవద్ద ని సూచించారు. వసతిగృహం చుట్టుపక్కల ఇళ్లలో పైరిత్రం స్ప్రే చేయించడం జరిగింది. త్రిపురవరం వైద్యధికారి లక్ష్మి ప్రసన్న, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, పి హెచ్ ఎన్ కేజియా, నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎ యన్ ఎం లు సుజాత, రాధ, ఆశాలు లక్ష్మీ సైదమ్మ సునీత శ్రీలక్ష్మి, బీసీ హాస్టల్ వార్డెన్ లతీమున్, గ్రామ కార్యదర్శి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి సాగర్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఎస్ పి



***ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 16 :***

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన



ఎస్పీ శరత్ చంద్ర పవార్...తనిఖీలో భాగంగా స్టేషన్ రికార్డులు పరిశీలనచేసారుప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సిబందికి సూచనలు చేసారు అదేవిధంగాదొంగతనాల నివారణకు గస్తీని బలోపేతం చేయాలని ఆదేశించారుస్టేషన్ రిసెప్షన్ విభాగంలో ప్రతిభ కనబర్చిన ఉమెన్ కానిస్టేబుల్ ఇంద్రజకు ప్రత్యేకంగా అభినందించి రివార్డ్ అందించారుఉత్తమ విధినిర్వహణ పట్ల, హెడ్ కానిస్టేబుల్ అలీ అహ్మద్, కానిస్టేబుల్స్ అనిల్, రవి కుమార్, సాయి కుమార్, హేమంత్ కుమార్, నాగరాజు, లు ప్రత్యేక అభినందనలందుకున్నారుఈ కార్యక్రమంలో ఎస్సై వీరశేఖర్, సీఐ శ్రీను నాయక్, డీఎస్పీ రాజశేఖర్ రాజు పాల్గొన్నారు...